ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 19 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 315 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భూభారతి

కొత్త సమస్యలు రాకుండా విధివిధానాలరూపకల్పన అమల్లోకి వచ్చాక తెలంగాణలో పెనుమార్పులు : పొంగులేటి



# సైబర్ నేరాలతో.. సమాజానికి ముప్పు

**రోజుకో కొత్త రూపంతో సైబర్ నేరగాళ్ల మోసాలు**
**గతేడాది దేశవ్యాప్తంగా రూ.22,812కోట్ల దోపిడీ**
**సోషల్ మీడియాలో అవాస్తవాల వ్యాప్తి**
**అడ్డుకట్ట వేయకపోతే ఆర్థిక వ్యవస్థకూ నష్టం**
**సైబర్ నేరాల కట్టడిలో రోల్ మోడల్ తెలంగాణ**
**సైబర్ సెక్యూరిటీ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి**
**సాగు, ఏఐలలో బ్రెజిల్‌తో ఒప్పందం, ఎంవోయూ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (అక్షరం న్యూస్):** సైబర్ నేరాలు సమాజానికి ముప్పుగా పరిణమించాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి క్షణం ఎక్కడో ఒకచోట సైబర్ నేరం జరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమన్నారు. ఒకప్పుడు దొంగలు ఇంట్లోకి చొరబడి దొంగతనాలు






## వైద్య, ఆరోగ్య శాఖకు అధిక నిధులు కేటాయిస్తాం

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (అక్షరం న్యూస్):** పేద, మధ్యతరగతి వర్గాలు అత్యధికంగా ఆధారపడే వైద్య, ఆరోగ్య శాఖకు నిధుల కేటాయింపులో అత్యంత ప్రాధాన్యత ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. క్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో నేడు జరిగిన వైద్య, ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రీ బడ్జెట్ సమావేశంలో సమావేశంలో భట్టి , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు పలు సూచనలు చేశారు. గత దశాబ్ద కాలంగా డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ, మెడికల్ ఎడ్యుకేషన్ విభాగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రభుత్వం లో ఈ మూడు విభాగాలకు

## బ్రెజిల్ కంపెనీతో ప్రభుత్వం ఒప్పందం





**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (అక్షరం న్యూస్):** రాష్ట్రంలో పెట్టుబడులు పెంచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ మేరకు స్టార్టప్‌ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ మరో కీలక ఒప్పందం చేసుకుంది. అంతర్జాతీయ స్టార్టప్ భాగస్వామ్యానికి టీ హబ్ , బ్రెజిల్ కు చెందిన గోయస్ కంపెనీ ఆధ్వర్యంలో పనిచేసే హబ్ గోయస్ తో అవగాహన ఒప్పందం

## ఆర్థిక వ్యవస్థ సర్వనాశనం

### మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ చీఫ్ ఖర్గే నిప్పులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (అక్షరం న్యూస్)** : "భారత ఆర్థిక వ్యవస్థ మంచి రాబడినిస్తోంది" అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఖర్గే నిప్పులు చెరిగారు. దూరదృష్టి, దృక్పథం లోపించిన ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ సర్వనాశనం అయిందని, కుప్పకూలిందని దుయ్యబట్టారు. "మన ఆర్థిక వ్యవస్థ మంచి రాబడినిస్తోందని మోదీ ప్రభుత్వం, కేంద్ర మంత్రి నిర్మల చెప్పడాన్ని మించిన



## 17 బ్రిడ్జిల నిర్మాణంపై సర్వే.

### మరో నెలలో సర్కార్‌కు రిపోర్ట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (అక్షరం న్యూస్):** మూసీ ప్రక్షాళనకు సంబంధించి తెలంగాణ సర్కార్ మరో ముందడుగు వేసింది. మూసీ బ్రిడ్జిల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టిసారించింది. మూసీపై ఉన్న 17 బ్రిడ్జిలను మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సర్వే చేయిస్తోంది. నిజాం కాలంలో కట్టిన బ్రిడ్జిల పటిష్టతను ఇంజనీరింగ్ నిపుణులు పరిశీలిస్తున్నారు.



### హైడ్రా చీఫ్ రంగనాథ్ కృషితో బతుకమ్మ కుంటలో

# జలధార





**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (అక్షరం న్యూస్):** బతుకమ్మ కుంట బతికే ఉంది. మోకాలు లోతు మట్టి తీయగానే బిరబిరా గంగమ్మ బయటకొచ్చింది. ఇక అంతే అక్కడి స్థానికులలో ఆనందం పెల్లుబికింది. బతుకమ్మ కుంట కాదు.. ఇది మా స్థలమంటూ ఇప్పటివరకూ నమ్మబలికిన వారు ఇప్పుడేమంటారు అని అక్కడి స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### నల్గొండ ఎస్సీ, ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు

# సంచలన తీర్పు

### హత్య కేసులో 18 మంది నిందితులకు జీవిత ఖైదు..



**నల్గొండ, ఫిబ్రవరి 18 (అక్షరం న్యూస్):** నల్లగొండ జిల్లా ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఓ హత్య కేసులో 18 మందికి జీవిత ఖైదీ విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. యాదాద్రి జిల్లా అడ్డగూడూరు మండలం అజీంపేటలో 2017 దసరా రోజున గ్రామంలో ఓ గొడవ జరిగింది. గ్రామానికి చెందిన బట్ట లింగయ్య అనే దళితుడు పూజ కోసం జమ్మిచెట్టు వద్దకు వచ్చాడు. అదే సమయంలో పండుగ రామస్వామి మరికొందరు కలిసి ఇక్కడికి ఎందుకు వచ్చావంటూ కులం పేరుతో దూషిస్తూ.. లింగయ్యపై కర్రలు రాళ్లతో దాడి చేశారు. దీంతో తీవ్రంగా గాయపడిన లింగయ్యను ఆసుపత్రికి

## 26న చిట్టచివరి స్నాన ఘట్టం..

### హై అలర్ట్

మహాకుంభ్ నగర్: ప్రయాగ్‌రాజ్‌లో వైభవంగా కొనసాగుతున్న కుంభమేళా మరి కొద్దిరోజుల్లో చివరి ఘట్టానికి చేరుకుంటోంది. మంగళవారం సాయంత్రానికి 55 కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసినట్టు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది.



### సింగరేణి స్టాల్‌కు

# బహుమతి



**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (అక్షరం న్యూస్):** నాంపల్లిలో జరిగిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) లో సింగరేణి సేవా సమితి ఏర్పాటు చేసిన మహిళా శక్తి మార్కెట్.. స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్ కు ద్వితీయ బహుమతి లభించింది. నుమాయిష్ లో ప్రదానం చేసిన బహుమతిని ఈడీ (మార్కెటింగ్), జీఎం(కో ఆర్డినేషన్), సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు ఎస్డి.ఎం.సుభానీ, పీఆర్వో , సేవా సమితి కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ లు సీఎండీ ఎన్.బలరామ్ కు అందజేశారు.

# సైబర్ నేరాలతో.. సమాజానికి ముప్పు

చేసేవారని, ఇప్పుడు కంటికి కనిపించకుండా ల్యాప్‌టాపలు, సెల్‌ఫోన్లలోకి చొరబడి ఉన్నదంతా దోచుకుంటున్నారని పేర్కొన్నారు. గతేడాది దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రూ.22,812 కోట్లు దోచుకున్నట్లుగా అంచనాలు ఉన్నాయని తెలిపారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో పౌరులకు, ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో హెచ్ఐసీసీలో షీల్డ్–2025 పేరుతో 'బాధితులకు రక్షణ కవచంగా సైబర్ భద్రత–డిజిటల్ భవిష్యత్తు' అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహిస్తున్న సదస్సును సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. దీంతోపాటు సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేంద్రంగా కొత్తగా ఏర్పాటు చేసిన సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (సీవోసీ), సైబర్ ఫ్యూజన్ సెంటర్ (సీఎఫ్‌సీ)లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సైబర్ నేరాల కట్టడిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు.

ఈ విషయంలో రాష్ట్ర పోలీసులు దేశంలోని మిగతా రాష్ట్రాల కన్నా ముందంజలో ఉన్నారని కితాబిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఇటీవల ఈ విషయాన్ని ప్రకటించిందని చెప్పారు. అయితే సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్తరకం మోసంతో ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. కొత్త రూపాలు సంతరించుకుంటున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు పరిమితమైన విధానాలతో కేవలం ఒక రాష్ట్రం చేసే ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వవని, రాష్ట్రాలన్నీ సమన్వయంతో దేశం యూనిట్‌గా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

డీప్ ఫేక్‌తో తప్పుడు ప్రచారాల వ్యాప్తి..

సోషల్ మీడియా, డీప్ ఫేక్‌ను ఉపయోగించుకుని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, జరగని నేరాలు, దాడులు జరిగినట్లు అవాస్తవాలను వ్యాప్తి చేస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. అడ్డూ అదుపు లేకుండా జరుగుతున్న ఇలాంటి ప్రచారాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. సైబర్ నేరాలు ప్రపంచ దేశాలకే సవాలుగా మారాయని, ప్రతి క్షణం ఎక్కడో ఒకచోట సైబర్ నేరం జరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. నేరం ఎక్కడి నుంచి జరిగింది, నేరానికి పాల్పడింది ఎవరని గుర్తించి పట్టుకుని శిక్షించడంతోపాటు.. అసలు సైబర్ నేరాలు జరగకుండా అడ్డుకట్ట వేయడంపై దృష్టి సారించాలన్నారు.
సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు బాధితులకు తక్షణ సహాయం కోసం 24/7 అందుబాటులో ఉండే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930ని ప్రతి ఒక్కరికీ షేర్ చేసి అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ ఆవిష్కరణల్లో పెట్టుబడులు పెట్టడం, ఇంటెలిజెన్స్–షేరింగ్ ఫ్రేమ్‌వర్క్‌లను మెరుగుపరచడం, రాష్ట్రానికి సురక్షితమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను నిర్ధారించడానికి కీలక భాగస్వామ్యాలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని వివరించారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకుగాను ఆయా రాష్ట్రాలతో సమన్వయం సాధించడానికి దేశంలో ఒక కనెక్టింగ్ బ్రిడ్జ్‌లా ఈ సదస్సు ద్వారా ప్రయత్నించడం అభినందనీయమన్నారు.

యువ నిపుణులను ప్రోత్సహించాలి..

యువ నిపుణులు, విద్యార్థులు సైబర్ భద్రతలో కెరీర్‌లను చేపట్టేలా ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో ఈ తరహా నేరాలను పూర్తిస్థాయిలో అడ్డుకునేందుకు అవకాశం ఉంటుందని సీఎం చెప్పారు. సైబర్ భద్రతలో తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. సైబర్ భద్రత విషయంలో ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూస్తోందన్నారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధునాతన టెక్నాలజీతో పనిచేస్తోందని చెప్పారు. సైబర్ నేరగాళ్లు దోచుకున్న మొత్తంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు రూ. 350 కోట్లు ఫ్రీజ్ చేశారని, అందులో పెద్ద మొత్తాన్ని తిరిగి బాధితులకు అప్పగించారని తెలిపారు. టెక్నాలజీతో ప్రయోజనాలతోపాటు అదే స్థాయిలో ముప్పు కూడా ఉంటుందని, ఈ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మంత్రి సూచించారు. అన్ని రంగాలపై సైబర్ నేరగాళ్ల ప్రభావం ఉందని చెప్పారు. హోంశాఖ కార్యదర్శి రవిగుప్తా, డీజీపీ జితేందర్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, తదితరులు పాల్గొన్నారు. లెఫ్టినెంట్ జనరల్ ఎంయూ నాయర్, ట్రాయ్ మాజీ ఛైర్మన్ ఆర్ఎస్ శర్మ ఆయా అంశాల్లో కీ నోట్‌పై మాట్లాడారు. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, ఐటీ రంగం ప్రతినిధులు, బీఎఫ్ఎసఐ, టెలికాం, రక్షణ మరియు ప్రజా విధాన సంస్థలు, ప్రపంచ టెక్ కంపెనీలు, స్టార్టప‌ల నుంచి ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

బ్రెజిల్‌తో తెలంగాణ ఒప్పందం

వైద్యం, వ్యవసాయం, ఏఐ, ఐటీ, మైనింగ్, బయోటెక్ రంగాల్లో రాష్ట్రంలోని స్టార్టప‌లు తమ ఆలోచనల్ని బ్రెజిల్‌లోని గోయాస్ రాష్ట్రంలోని స్టార్టప‌లతో పంచుకునేందుకు ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. మంగళవారం హెచ్ఐసీసీలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఇరు రాష్ట్రాల అధికారులు ఎంవోయూ పత్రాలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీ–హబ్ ఫౌండేషన్ సుజిత్, బ్రెజిల్‌లోని గోయాస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో పాల్గొన్నారు.

## హైడ్రా చీఫ్ రంగనాథ్ కృషితో బతుకమ్మ కుంటలో జలధార

మహానగరంలో చెరువుల పునరుద్ధరణకు నడుం బిగించిన హైడ్రా ( ఆ దిశగా చర్యలను ముమ్మరం చేసింది. అంబర్‌పేటలోని బతుకమ్మకుంటలో పునరుద్ధరణ పనులను మొదలుపెట్టగా.. మోకాలిలోతు తవ్వగానే నీరు ఉబికివచ్చింది. దీంతో హైడ్రా అధికారులతోపాటు స్థానికులు ఆశ్చర్యం వ్యక్తంచేశారు. బతుకమ్మకుంట మళ్లీ ప్రాణం పోసుకుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ పుష్పాలతో స్వాగతించారు. హైడ్రా తవ్వకాల్లో పైపులైన్ పగలడం వల్లే నీరు బయటికి వస్తోందని ప్రచారం జరగ్గా .. జలమండలి అధికారులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. ఎలాంటి పైపులైన్ లేదని, పూర్తిగా భూగర్భంలో నుంచి వచ్చిన నీళ్లేనని నిర్ధరించారు.

కబ్జాల చెరలో చెరువు ఆనవాళ్లను కోల్పోయిన చెరువుకు ప్రాణం పోయమని స్థానికులు హైడ్రాను ఆశ్రయించిన విషయం విధితమే. ఈ మేరకు అక్కడి ముల్ల పొదలను తొలగించి%౫% తవ్వకాలు చేపట్టిన హైడ్రాకు గంగమ్మ స్వాగతం పలికింది.

మంగళవారం మోకాలు లోతు మట్టిని తీయగానే గంగమ్మ ఉబికి వచ్చింది. దశాబ్దాలుగా నింపిన మట్టిని మొత్తం తొలగిస్తే చెరువు కళకళలాడుతుందని స్థానికులు చెబుతున్నారు.

సుమారు 16 ఎకరాల విస్తీర్ణంలో ఉండాల్సిన బతుకమ్మ కుంట ఆక్రమణల కారణంగా ఐదు ఎకరాలకు కుచించుకుపోయింది. చెరువు పరిరక్షణ కోసం హైడ్రా న్యాయస్థానంలో కూడా పోరాటం చేయాల్సి వచ్చింది. అయితే బతుకమ్మ కుంట స్థలం తనదంటూ స్థానిక నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా.. కింది కోర్టుకు వెళ్లాలని సూచించిన విషయం విధితమేఎట్టకేలకు రెవెన్యూ, నీటిపారుదలశాఖ అధికారులు ఇచ్చిన ఆధారాలతో ఇటీవల బతుకమ్మకుంట పరిధిని నిర్ధరించారు. హైకోర్టు ఆదేశాలతో హైడ్రా.. చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టింది

చెరువు చరిత్ర ఇది.
అంబర్‌పేట మండలం, బాగ్‌అంబర్‌పేట్‌లోని సర్వే నంబరు 563లో 1962 –63 లెక్కల ప్రకారం మొత్తం 14.06 ఎకరాల విస్తీర్ణంలో బతుకమ్మ కుంట. బఫర్ జోన్‌తో కలిపి మొత్తం వైశాల్యం 16.13 ఎకరాల విస్తీర్ణం అని తేల్చిన సర్వే అధికారులు. తాజా సర్వే ప్రకారం అక్కడ మిగిలిన భూమి కేవలం 5.15 ఎకరాల విస్తీర్ణం మాత్రమే.


ప్రస్తుతం మిగిలి ఉన్న 5.15 ఎకరాల విస్తీర్ణంలోనే బతుకమ్మ కుంటను పునరుద్ధరించేందుకు హైడ్రా చర్యలు.
ప్రస్తుతం అక్కడ నివాసం ఉంటున్న వారికి ఎలాంటి ముప్పు లేకుండా చెరువు తవ్వకానికి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌గారి ఆదేశాలు.
ఒకప్పటి ఎర్రకుంటనే.. కాలక్రమంలో బతుకమ్మ కుంటగా మారిందన్న స్థానికులు. రెవెన్యూ రికార్డులు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి.
కాలక్రమంలో బతుకమ్మకుంటలో చెత్త, నిర్మాణ వ్యర్థాలు పోయడంతో చెరువు ఆనవాళ్లు కోల్పోయిందన్న స్థానికులు.
బతుకమ్మ కుంట చుట్టూ సుందరీకరణ పనులు చేపట్టనున్న హైడ్రా.
బతుకమ్మ కుంటలో నీటితో కళకళలాడితే పరిసర ప్రాంతల్లో పర్యావరణం, భూగర్భ జలాల పెరుగుదలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడనుంది.

బతుకమ్మ కుంటలో తిరిగి జల సిరులు తీసుకు వచ్చిన హైడ్రా చీఫ్ రంగనాథ్ కు ఈ ప్రాంతవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భూభారతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (అక్షరం న్యూస్):**
భూభారతి కొత్త చట్టం భూ యాజమాన్య హక్కులనే కాకుండా జీవితాలకు ఆత్మగౌరవాన్ని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తీసుకువస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ చట్టం తరతరాలుగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతుందని తెలిపారు. మంగళవారం మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థలో భూ భారతి చట్టం విధివిధానాలు రూపొందించడంపై కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. కొత్త సమస్యలు తలెత్తకుండా ఉన్న సమస్యలు పరిష్కరించేలా, రైతులకు ప్రయోజనం చేకూర్చేలా, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విధివిధానాలను రూపొందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. చిన్న తప్పులకు కూడా అవకాశం లేకుండా పకడ్బందీగా విధివిధానాలను రూపొందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.


సచివాలయంలో కూర్చుని నిబంధనలు తయారు చేయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ విస్తృత స్థాయిలో అధికారులు, మేధావులు, అనుభవజ్ఞుల సలహాలు, సూచనలు తీసుకుని అందరి అభిప్రాయాలు క్రోడీకరించి విధివిధానాలను తయారు చేస్తున్నామని పొంగులేటి తెలిపారు. నూతన చట్టం అమల్లోకి వచ్చాక తెలంగాణలో పెనుమార్పులు తీసుకురాబోతుందన్నారు. తెలంగాణ ప్రజలకు సమగ్ర రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో సీఎం రేవంత్ ఆలోచనలకు అనుగుణంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామన్నారు. భూ హక్కుల పరిరక్షణ, భూ లావాదేవీలలో పారదర్శకత, రెవెన్యూ సేవలను సులభతరం చేయడమే చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు. భవిష్యత్తులో మెరుగైన విధానాలను, సాంకేతికతను ఉపయోగించుకుని భూ పరిపాలనను సమర్థవంతంగా కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశాల్లో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, సీసీఎల్ఏ పీడీ సీఎంఆర్వో, మకరంద్, భూ చట్టాల నిపుణుడు సునీల్, పలువురు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



## సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో టోకరా.. లక్షలు కాజేసి ఆపై..

హైదరాబాద్: సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను నకిలీ ఐటీ కంపెనీ దారుణంగా మోసం చేసింది. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి యువతీయువకుల నుంచి లక్షలు కాజేసి చివరికి బోర్డు తిప్పేశారు. మాదాపూర్‌లో నియోజెన్ సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్ పేరుతో కాలువ భార్గవ్ అనే వ్యక్తి ఓ ఫేక్ కంపెనీ ఏర్పాటు చేశాడు. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు, కన్సల్టెన్సీల నుంచి రెజ్యూమ్‌లు కొనుగోలు చేశాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో యువతకు గాలం వేశాడు.
సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు మెయిల్స్ పంపాడు కేటుగాడు భార్గవ్. ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూలు చేసి ఉద్యోగం కావాలంటే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశాడు. ఫేక్ అపాయింట్మెంట్ లెటర్లు ఇచ్చి పలువురి నుంచి లక్షలు కాజేశాడు. ఎన్ని నెలలు గడిచినా ఉద్యోగాలు మాత్రం రాలేదు. దీంతో అనుమానం వచ్చిన బాధితులు పలుమార్లు డబ్బులు వెనక్కి ఇవ్వాలని నిలదీశారు. దీంతో నియోజెన్ సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్ కంపెనీ బోర్డు తిప్పేసింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడు భార్గవ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో పలు కీలక విషయాలను వెల్లడించారు.

నిందితుడు భార్గవ్ బ్యాక్ డోర్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ లక్షలు కొట్టేశాడని పోలీసులు తెలిపారు. గతంలో ఓ ఐటీ కంపెనీలో నిందితుడు హెచ్ఆర్‌గా పని చేశాడని చెప్పారు. దీంతో అతనికి రిక్రూట్‌మెంట్ ప్రక్రియ, ఫార్మాలిటీలపై అవగాహన ఉందని పేర్కొన్నారు. ఆ అనుభవంతో నకిలీ అపాయింట్మెంట్ లెటర్లు సృష్టించి నిరుద్యోగులను బురిడీ కొట్టించాడని వెల్లడించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని అతని నుంచి రూ.లక్ష, ఐదు నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు, రెండు ఐడీ కార్డులు, రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా, లాలాగూడ, జీడిమెట్ల, మాదాపూర్‌తోపాటు కల్వకుర్తి పోలీస్‌స్టేషన్లలో భార్గవ్‌పై ఇప్పటికే నాలుగు కేసులు ఉన్నట్లు వెల్లడించారు.




## 17 బ్రిడ్జిల నిర్మాణంపై సర్వే.

రీబౌండ్ హ్యామర్ టెస్ట్, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్, డైనమిక్ లోడ్ టెస్టింగ్‌ను సంస్థ నిర్వహిస్తోంది. నాగోల్, ఇమ్లి బండ్, ముస్లింజంగ్, నయాపూల్, పురాణాపూల్, టిప్పు ఖాన్, బాపూఘాట్, అత్తాపూర్, చాదర్ఘాట్, గోల్నాక, సాలార్జంగ్ ప్రాంతాల్లో నిర్మించిన బ్రిడ్జిలను సంస్థ ప్రతినిధులు పరిశీస్తున్నారు. బ్రిడ్జిల పటిష్టతపై మరో నెలలో ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనున్నారు.

చాధర్ ఘాట్ బ్రిడ్జి హైట్ పెంచాలని నివేదికను సిద్ధం చేసింది సంస్థ. మూసీ పైనున్న బ్రిడ్జిలను వారసత్వ కట్టడాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. అవసరం అయితేనే పూర్తిగా కూల్చి... వాటి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. మూసారాంబాగ్ హై లెవెల్ బ్రిడ్జి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మరో మూడు నెలల్లో మూసరాం బాగ్ హై లెవెల్ బ్రిడ్జి అందుబాటులోకి రానుంది. దీన్ని 29.5 మీటర్ల పొడవు, 6 లేన్లతో 20 మీటర్ల క్యారేజ్ వే, 3.5 మీటర్ల ఫుట్ పాత్‌తో నిర్మాణం జరుగుతోంది. దాదాపు రూ.65 కోట్లతో ముసారంబాగ్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది.

## వైద్య, ఆరోగ్య శాఖకు అధిక నిధులు కేటాయిస్తాం

ప్రాధాన్యత ఇచ్చి రాబోయే రోజుల్లో బలోపేతం చేస్తామని తెలిపారు. డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ విభాగాలను ఆధునికీకరణ చేస్తాం అన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ కి రానున్న బడ్జెట్లో సమృద్ధిగా నిధులు కేటాయించి, పేద, మధ్యతరగతి వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తాం అన్నారు. రానున్న ఏడాది కాలంలో రాష్ట్రంలో వైద్య కళాశాల భవనాలు, ఆసుపత్రుల నిర్మాణం పనులు పూర్తవుతాయని మంత్రులు తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను పెద్ద సంఖ్యలో వినియోగించుకునేందుకు అధికారులు కృషి చేయాలని మంత్రులు ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్లాంటోరియంలు నిర్మించే ఆలోచనలో ఉన్నట్టు మంత్రులు తెలిపారు.

ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టియాన చొంగతా, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత తదితరులు పాల్గొన్నారు.

## 26న చిట్టచివరి స్నాన ఘట్టం..

ఫిబ్రవరి 26వ తేదీ నాటికి ఈ సంఖ్యం 60 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. ఇదే సమయంలో 26వ తేదీతో ఆధ్యాత్మిక సంబరం ముగియనుండటం, అదే రోజు చివరి షాహి స్నాన్ (పవిత్ర స్నానం) కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సున్నితమైన ప్రాంతాల్లో భారీగా సిబ్బందిని మోహరిస్తున్నారు.
కుంభమేళా చివరి రోజున 'షాహి స్నాన్' కు పెద్ద సంఖ్యంలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అధికారులను అప్రమత్తం చేసినట్టు మహాకుంభ్ డీజీఐ వైభవ్ కృష్ణ తెలిపారు. నవంబర్ 26న అన్ని సున్నితమైన ప్రాంతాల్లోనూ అదనపు పోలీసు బలగాలను మోహరిస్తుమని చెప్పారు. ఒకవేళ ఏదైనా పరీక్షా కేంద్రం సమీపంలో ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ ఉంటే, విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు అనుమతిస్తామని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. రెగ్యులర్ రూట్లలోనే భక్తులను అనుమతిస్తామని వివరించారు.

కాగా, ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్ భద్రతా ఏర్పాట్లను సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ జీపీ సింగ్ స్వయంగా సమీక్షించారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్, ఇతర ఏజెన్సీల చక్కటి సమన్వయంతో పనిచేస్తున్నాయని ప్రశంసించారు.

## ఆర్థిక వ్యవస్థ సర్వనాశనం

అతి పెద్ద జోక్ ఇంకొకటి లేదు" అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఖర్గే పేర్కొన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు భారత స్టాక్ మార్కెట్‌లో రూ.45 లక్షల కోట్లు ఆవిరయ్యాయని వివరించారు. విదేశీ పెట్టుబడిదారులు గత అక్టోబరు నుంచి ఇప్పటి వరకు రూ.1.56 లక్షల కోట్ల స్టాక్స్‌ను విక్రయించారని, దీనిలో రూ.లక్ష కోట్లు ఈ ఒక్క ఏడాదివేనని ఖర్గే తెలిపారు. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.87కు చేరిందని, దీంతో ద్రవ్యలోటు నింగినంటుతోందని, గత ఐదేళ్లలో దిగుమతులు 62.21 శాతానికి పెరిగాయని పేర్కొన్నారు. "మోదీ వాణిజ్య విధానం దేశానికి వినాశకరం" అని ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ పదేళ్ల పాలనలో ఎగుమతులు 549.36న్న మేర జరిగితే, మోదీ పదేళ్ల పాలనలో ఎగుమతులు 24.72శాతానికి పడిపోయాయని తెలిపారు. మోదీ తీసుకువచ్చిన మేకిన్ ఇండియా, పీఎల్ఐ పథకాలు విఫలమయ్యాయన్నారు.

## సింగరేణి స్టాల్‌కు బహుమతి

ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ%౫% సింగరేణి స్టాల్ కు బహుమతి ద్వారా గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లోనూ మహిళల స్వయం ఉపాధి కోసం సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణలు అందజేస్తున్నామన్నారు. అలాగే స్వయంగా యూనిట్లు ఏర్పాటు చేసుకున్న మహిళల వస్తువులను విక్రయించేందుకు వీలుగా హైదరాబాద్ నుమాయిష్ లో ప్రతీ ఏటా స్టాల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే కాకుండా ఉప్పల్ శిల్పారామంలోనూ సేవా సమితి స్టాల్ ద్వారా సేవా ఉత్పత్తులను విక్రయించేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతీ యువకులకు కూడా సంస్థ తరపున వృత్తి శిక్షణలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

### నల్గొండ ఎస్సీ, ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు
## సంచలన తీర్పు

తరలిస్తుండగా మార్గ మధ్యంలో చనిపోయాడు.మృతుడి కుమారుడు వెంకన్న ఫిర్యాదుతో అడ్డ గూడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. 18 మంది నిందితులపై హత్యా నేరంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును పోలీసులు నమోదు చేశారు. దర్యాప్తులో సైంటిఫిక్ ఎవిడెన్స్ తో అడ్డగూడూరు పోలీసులు చార్జిషీట్ వేశారు. ఈ కేసు నల్లగొండ జిల్లా ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టులో ట్రయల్స్ జరిగాయి. ఇరు పక్షాల వాదనలు విన్న నల్లగొండ జిల్లా ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది.ఈ కేసులో 18 మందికి జీవిత ఖైదుతోపాటు ఆరువేల రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి రోజా రమణి తీర్పు ఇచ్చారు. ఈ కేసు ట్రయల్స్ సమయంలోనే నిందితుడు బిక్షమయ్య మృతి చెందాడు. మిగిలిన 17 మంది నిందితులను పోలీసులు జైలుకు తరలించారు.

## బ్రెజిల్ కంపెనీతో ప్రభుత్వం ఒప్పందం

కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు.. ఆ సంస్థ ప్రతినిధులతో నేడు హైదరాబాద్ లోని హెచ్ఐసీసీలో ఈ సమావేశం జరిగింది. మీటింగ్ అనంతరం టీ హబ్ సి ఈ ఓ ఆజిత్ జాగిర్దార్, గోయస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు, అలాగే బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనాకు వచ్చారు.ప్రధానంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, అగ్రి–టెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారంతో ముందుకెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు.మార్కెట్ యాక్సెస్‌తో పాటు కెపాసిటీ బిల్డింగ్ ఇంక్యుబేషన్, సాంకేతిక భాగస్వామ్యం, పెట్టుబడుల అవకాశాల మెరుగుదల వంటి కీలక అంశాలపై టీ–హబ్ , హబ్ గోయస్ కలిసి పని చేస్తాయని.. రెండు దేశాల స్టార్టప్ ఎకో సిస్టమ్‌ల మధ్య సంబంధాలను ఈ ఒప్పందం బలోపేతం చేయనుందని వెల్లడించారు.

# జీ.ఓ. ప్రకారం వేతనాలు ఇవ్వాలి




**బిబిసింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జే.ఏ.సి. నాయకులు.**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

గోదావరిఖని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ సమావేశం జరిగింది. సీఐటీయూ,టి.యూ.సీ.ఐ,ఐ.ఎఫ్.టి.యూ సంఘాల నాయకులు వేల్పుల కుమారస్వామి, తోకల రమేష్, ఈ.నరేష్ లు మాట్లాడుతూ రామగుండం రీజియన్ పరిధిలోని ఓసిపి లలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు గత3 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నామని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. లాభాలు ధ్యేయంగా సింగరేణి మరియు ఓ.బి.ప్రైవేట్ కంపెనీల జయమానులు పనిచేస్తున్నారని అన్నారు. కార్మికులకు చట్టాలను అమలు చేయాల్సి ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి కార్మికులను బానిసలుగా మార్చి పనులు చేయించుకుంటున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హై పవర్ కమిటీ వేతనాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు.ఆ హామీనీ ప్పుడు నిలబెట్టుకోవాలని అన్నారు. అంతే కాకుండా కనీస వేతనాలతో పాటు కనీస సౌకర్యాలు, రక్షణ పరికరాలు కూడా ఇవ్వడం లేదన్నారు.ఒక ప్రక్క కార్మికులు సమ్మె చేస్తుంటే మరో ప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు పోలీసులను పెట్టీ క్యాంపు లో ఉన్న ఇతర రాష్ట్రాల కార్మికులతో పనులు చేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. నిన్నటి నుండి చర్చల పేరుతో అధికార పార్టీ మరియు సింగరేణి యాజమాన్యం కావాలని కాలయాపన చేస్తుందనీ అన్నారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, మరియుజే.బి.సి.సి.ఐ. సభ్యులు జనక్ ప్రసాద్ స్వయంగా చర్చల్లో ఉన్నారని అన్నారు. రెండవ రోజు చర్చలు కొనసాగుతున్నాయని ఈరోజైన జరుగుతున్న చర్చల్లో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాడానికి ఒప్పందం చేసి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు.లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాలను,కార్మికులను కలుపుకుని పెద్దయెత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈశమవేశంలో నాయకులు నెర్వట్ల నర్సయ్య,రాజేశం పాల్గొన్నారు.

## ఫిబ్రవరి20న చలో హైదరాబాద్,

# మహా ధర్నాకు కదలిరండి

**చిలుక శంకర్. సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులులి**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి లో సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్, మహా ధర్నా ను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం కాంటిజెన్సీ కార్మికుల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరించారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం ప్రజలకు కార్మికుల కు ఇచ్చిన 420 వాగ్దానాలను, 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న హైదరాబాదులో నిర్వహించే భారీ ప్రదర్శన, మహా ధర్నా కు భారీ ఎత్తున ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ పక్కా గృహాలు,వ్వాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని,వైద్య సమస్య పరిష్కరించాలని కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు నాయకులు పీ స్వామి, ఆర్ రాయమల్లు,ఓదెమ్మ,కనకమ్మ, కే పద్మ, ఏ రజిత,రామ లక్ష్మి, ఎస్ లత,బి ప్రమీల, బి శ్రీజ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కలాకారిణి నంది అవార్డు గ్రహీత కామెర పద్మకు ఘన సన్మానం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి : ఫిబ్రవరి 18: పెద్దపల్లి జిల్లాం అక్షరం న్యూస్**



ప్రభుత్వం పేద కళాకారులను ఆదుకోవాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ కోరారు. మంగళవారం సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో తెలంగాణ ఉద్యమ కళాకారిణి, నంది అవార్డు గ్రహీత జనగామ కు చెందిన కామెర పద్మకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని అవార్డు గ్రహీతను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహూకరించారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. కామెర పద్మ ప్రతిభను గుర్తించి ఇటీవల ఆదర్శ సేవా సంస్థ వారు నంది అవార్డును ప్రధానం చేయడం అభినందనీయమన్నారు. పాటకు ఉన్న శక్తి ఎంతో గొప్పదని, అలాంటి గొప్ప కళాకారిని మన ఫౌండేషన్ సభ్యురాలుగా ఉండడం గర్వకారణం అన్నారు. కామెర పద్మ తెలంగాణ ఉద్యమంలో తన ఆట పాటలతో తెలంగాణ రాష్ట్ర సాధన కు తన వంతు పాత్ర పోషించిందని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పేద కళాకారులను గుర్తించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు పాలకులు స్వచ్ఛంద సంస్థలు కలలను కళాకారులను ప్రోత్సహించాలన్నారు. సమతా సైనిక్ దళ్, సమతా ఫౌండేషన్ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అవార్డు గ్రహీత కామెర పద్మ మాట్లాడుతూ నా ప్రతిభను గుర్తించి అవార్డులు ప్రదానం చేసిన తెలంగాణ భాష సాంస్కృతిక సంస్థ వారికి, ఆదర్శ సేవా సంస్థ వారికి, నన్ను ఆదరించి ఇంత గొప్ప సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించిన సమతా ఫౌండేషన్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నానన్నారు. శక్తివంచన మేరకు సమాజ సేవలో ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలోసమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్. కుమ్మరి యువరాజ్, ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు ముడి మడుగుల సురేష్. చీమల ఆనంద్. చంద నగిరి శివప్రసాద్. జుమ్మిడి శాంతి కుమార్. రామగుండం కార్పొరేషన్ నేతకాని సంఘం నాయకులు కుమ్మరి మల్లేష్ , గుమాస కిరణ్, రామగుండం మూడవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు నాసా సునీత తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి గోదావరిఖనిలో ఇంటింటి ప్రచారం..!



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో భాగంగా బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఎన్టీపీసీ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొన్నారు.. ఓటర్లని ప్రత్యక్షంగా కలుసుకుంటూ, బీజేపీ అభ్యర్థుల అర్హతలు, నాయకత్వ లక్షణాలు, బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు పట్టబద్రులు ఉన్నత విద్యావంతులని సమాజంపై ప్రభావం చూపే ప్రభావ శీలురనీ అన్నారు.. పట్టబద్రులు ఉపాధ్యాయులు సరైన నిర్ణయం తీసుకొని సరైన అభ్యర్థికి మీ విలువైన ఓటుని, మొదటి ప్రాధాన్యత ఓటుగా బిజెపి అభ్యర్థులకు వేసి గెలిపించాలని కోరారు....బీజేపీ అభ్యర్థులు గెలుపొందితే పట్టభద్రుల ఉపాధ్యాయుల సమస్యలకి పరిష్కారం దొరుకుతుందన్నారు...బీజేపీ పార్టీ దేశం కోసం పనిచేస్తుందని, విద్యావంతులకు గొప్ప భవిష్యత్తుని కట్టిపెడుతుందని వివరించారు."బీజేపీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఓటు కీలకమని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి" అని ఓటర్లకు సూచించారు.ఇంటింటికి వెళ్లి ( కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్) పట్టభద్రుల స్థానానికి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి మరియు (కరీంనగర్-ఆదిలాబాద్ -మెదక్) ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల కి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య గారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.....ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, తోట కుమారస్వామి, గుండెబోయిన భూమయ్య, మరియు ఈదునూరి శ్రీకాంత్, మిట్టపల్లి రవికుమార్, బుంగ మహేష్ ,మామిడి వీరేశం తదితరులు పాల్గొన్నారు..

# మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా కందులు ఎకరానికి ఏడు క్వింటాలు కొనుగోలు చేయాలి

## -వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి



**హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 18(అక్షరం న్యూస్ )**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కందుల కొనుగోలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదని మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఎకరానికి మూడు క్వింటాళ్లు 30కేజీ మాత్రమే కొనుగోలు చేయాలని జీవోలో ఉన్నదని తెలిపారు. ఇట్టి విషయంలో స్థానిక మంత్రి పోన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి లేఖ ద్వారా ఎకరానికి ఏడు క్వింటాళ్లు కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తరుపున జిల్లా కలెక్టర్ కి పలుమార్లు ఈ ప్రాంతంలో ఈ సంవత్సరం కందులు క్వింటాలుకి 6 నుండి 7 క్వింటాళ్లు పండినాయని మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఎన్నోసార్లు విన్నవించామని తెలిపారు. ఇట్టి విషయం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఈ ప్రాంత కేంద్రమంత్రి బండి సంజయ్ తక్షణమే స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా కందులు ఏడూ క్వింటాలు కొనుగోలు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇట్టి విషయంలో రాజకీయాలు చేయడం తగదని అన్నారు. రైతులకు కొనుగోలు చేయుటకు రిజిస్ట్రేషన్ కాకపోతే తాత్కాలికంగా రిజిస్ట్రేషన్ చేయిస్తామని రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని అన్నారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, డైరెక్టర్లు తనకు ఆంజనేయులు, తేరాల మారుతి,పోతుగంటి బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## 'అహం భ్రహ్మస్మి ' లాంటి ఆధ్యాత్మిక లఘు చిత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, 18 ఫిబ్రవరి : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

శ్రీ అయ్యప్ప స్వామి వారి మహిమలు తెలిపే అహం భ్రహ్మస్మి లాంటి ఆధ్యాత్మిక లఘు చిత్రాలు మరిన్ని రావాలి అని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అకాంక్షించారు. సోమవారం అర్ధరాత్రి గోదావరి ఖని ఎం ఎల్ ఏ క్యాంప్ ఆఫిస్ లో జరిగిన కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి నిర్మాత గా వ్యవహరించిన అహం బ్రహ్మస్మి లఘుచిత్రాన్ని విడుదల చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు నిర్మాత జనగామ తిరుపతి, దర్శకుడు దూబాసి రాకేష్ మరియు నటి నటులను సాంకేతిక నిపునులను అభినందించారు. ఈచిత్రాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలిఅని కోరారు. ఈ సందర్భంగా ఈచిత్రం విజయవంతం కావాలి అని దేవాలయాలలో వేద పండితులు భ్రహ్మ శ్రీ రాంపెల్లి వామన శర్మ వాణమామలై రామాచార్యులు, పాపిట్ల రాజనరేంద్ర శర్మ గార్ల చేత ప్రత్యేక పూజలు చేపించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పూజారులు వాణమామలై రామాచారి, అట్లూరి శ్రావణ్, కాంగ్రెస్ నాయకులు అసిఫ్ పాష , ఈదునూరి మల్లేష్, ఫకృద్దీన్, జనగామ క్రాంతి,అస్రఫ్ ఖాన్ పాల్గొన్నారు.

**కింటాకు రూ 25000 ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి ..**
**ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి..**
**తెలంగాణ రైతు సంఘం నేతలు సుదర్శన్, నున్నా, బొంతు డిమాండ్..**

# ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద మిర్చి రైతుల మహా ధర్నా







**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం:- మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి, ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు కోరుతూ మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి రైతులు మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ దేశంలో అత్యధిక విస్తీర్ణంలో ఖమ్మం పరిసర ప్రాంతాల్లో మిర్చి సాగు అవుతున్న నేపథ్యంలో ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి కింటాకు రూ 25000 ధర నిర్ణయించి ప్రభుత్వం నా ఫెడ్, మార్క్ ఫెడ్ సంస్థలు ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత సీజన్ ప్రారంభం లో మిర్చి కింటాకు ఇరవై ఐదు వేల రూపాయలు పైన ధర ఉంటే నేడు 12 వేల రూపాయలు ధర కూడా మార్కెట్లో రైతులకు లభించడం లేదని అన్నారు. దేశం లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చి సాగు ఎక్కువ ఉందని అన్నారు , వైరస్, తెగుళ్లు, నల్లి బారిన పడి దిగుబడి తగ్గింది అని మరోవైపు సగం కి ధర పడిపోయి మిర్చి రైతులు ఆత్మహత్యలు కొనసాగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి క్వింటా కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఎరువులు, పురుగు మందులు పై జిఎస్టి వసూలు చేస్తున్న ప్రభుత్వాలు ఆపదలో ఉన్న రైతులకు మద్దతు గా నిలబడాలని అన్నారు, విదేశీ పర్యటనలు విస్తృతం గా చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మిర్చి ఎగుమతులు పై శ్రద్ధ తీసుకోవాలి అని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో మిర్చి రైతుల సమస్యలు పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ఉపాధ్యక్షులు బండి రమేష్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోన్నం వెంకటేశ్వరరావు,ఎర్రా శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు తాతా భాస్కరరావు, ఎస్ కె మీరా,దుగ్గి కృష్ణ, బిక్కసాని గంగాధర్, చింత నిప్పు చలపతిరావు, గోడవర్తి నాగేశ్వరరావు సుదర్శన్ రెడ్డి , తూళ్లూరు రమేష్, గుడూరి ఉమా , భూక్యా వీరభద్రం, మడుపల్లి గోపాల రావు,కోల్లేటి ఉపేందర్, ఐనాల రామలింగేశ్వర రావు, దొడ్డపాట్టి నాగేశ్వ రరావు, తాళ్ళపల్లి కృష్ణ కోడేబోయిన నాగేశ్వరరావు తదితరులు తోపాటు వందలాది మంది రైతులు ధర్నాలో పాల్గొన్నారు.

## అశేష జనవాహిని మధ్య మహా రథోత్సవం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి18/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఅయిజ పట్టణంలో వెలసిన తిక్క వీరేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం అర్ధరాత్రి నిర్వహించిన మహారథోత్సవం అశేష జనవాహిని మధ్య కొనసాగింది. రథాన్ని మామిడి తోరణాలు,కొబ్బరి మట్టలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. నందికోళ్ల సేవ, భాజా భజంత్రీలతో భక్తుల కోలాహలం మధ్య పెద్ద ఆంజనేయ స్వామి ఆలయం వరకు రథోత్సవం నిర్వహించారు. పరిసర ప్రాంత భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు, ప్రజలు,రైతులు, మహిళలు,యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు రూ 50 వేల సామాగ్రి వితరణ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 18 (అక్షరంన్యూస్)

వైరా:– కొత్తగూడెంకు చెందిన సింగరేణి కాలరీస్ పద్మావతి ఫైవ్ ఇంక్లైన్ యూనియన్ ఖని ఏజెంట్ రవీందర్,మేనేజర్ శ్యాం ప్రసాద్,వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ ల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మండలంలోని పాలడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకంగా మంగళవారం సుమారు రూ.50 వేల విలువైన వస్తు సామాగ్రిని వితరణ చేశారు.ఈ సందర్భంగా యూనియన్ వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ మాట్లాడుతూ మా సింగరేణి కాలరీస్ యూనియన్ లో సుమారు 1000 మంది సభ్యులు ఉన్నారని,ప్రతి ఒక్కరూ చెమటోడ్చి,భూగర్భ ఖనిలో పనిచేస్తూ మాకొచ్చే జీతం నుండి కొంత డబ్బు సేకరించి ప్రతి ఐదు నెలలకు ఒకసారి అనేక ప్రభుత్వ పాఠశాలలకు, చిన్నపిల్లలకు,బీద స్థితిలో ఉన్నవారికి మా యూనియన్ ద్వారా సహాయం చేస్తున్నామని అందులో భాగంగా మీ పాఠశాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని,ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదువుకుని కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై ఇమ్మానియేల్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ హుమాయిన్, ఐ ఎన్టియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ సాంబమూర్తి, టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ రాజయ్య, హెచ్ఎంఎస్ బ్రాంచ్ సెక్రటరీ హసీఫ్, కమిటీ సభ్యులు భూక్య రమేష్,కుర్రా రమేష్,దేవ్ సింగ్, కుమార కృష్ణ,చిట్టిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన..రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, ఉప రాష్ట్రపతి ధన్ ఖర్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్)



ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జన్మ దినోత్సవం బుధవారం జరగనుండగా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ.. వేర్వేరుగా సందేశాలు పంపారు.భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని అందించాలి. సుదీర్ఘ కాలం పాటు దేశానికి అంకితమైన సేవలు అందించేలా ఆశీర్వదించాలి.ద్రౌపది ముర్ము, భారత రాష్ట్రపతి రఘురాం రెడ్డి కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చడంలో.. మీ తోడ్పాటు కీలకపాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నా. నరేంద్ర మోదీ, ప్రధాని ఈ పుట్టినరోజు సందర్భంగా.. మరింత ఫలవంతమైన జీవితాన్ని భగవంతుడివ్వాలి. ఇదే స్ఫూర్తితో..దేశ సేవలకు అంకితం అవ్వాలి. జగదీప్ ధన్ ఖర్, భారత ఉపరాష్ట్రపతి

# భాంజీపేట యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం , ఫిబ్రవరి) 18:





మండలంలోని భాంజీపేట యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీని మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చాట్ల దయాకర్, ఉపాధ్యక్షుడిగా పగిడిపల్లి కమల్, ప్రధాన కార్యదర్శిగా అమృతం రాకేష్, కోశాధికారిగా రాపాక విజయ్. కార్యదర్శిగా కురాకుల సాంబరాజు, కార్యవర్గ సభ్యులుగా చాట్ల భాస్కర్, శోబన్, పగిడిపల్లి దుర్గ, కురాకుల కార్తీక్, సలహాదారుడిగా పగిడిపల్లి సందీప్ ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ భలోపితానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు

## రాజరాజేశ్వర స్వామి దేవస్థాన మహా శివరాత్రి మహొత్సవానికి సీఎం కి ఆహ్వానం..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి వైరా 18 (అక్షరంన్యూస్)

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన మహా శివరాత్రి మహొత్సవంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించారు. ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ తో పాటు వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు, అధికారులు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని కలిసి ఆ మేరకు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా వేములవాడ ఆలయ అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రి ఆ ప్రతినిధి బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ, అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.

# మిర్చిబోర్డు ఏర్పాటు చేయాలి..

నాఫెడ్ ద్వారా క్వింటా రూ.25 వేలు చొప్పున మిర్చికొనుగోలుచేయాలి..
బాగం హేమంతరావు
ధర తగ్గింపుకు పాలకులదే బాధ్యత..
రైతు సంఘం, సి.పి.ఐ ఆధ్వర్యంలో మిర్చిమార్కెట్లో ఆందోళన...



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్)

పడిపోతున్న మిర్చిధరలను దృష్టిలో ఉంచుకొని తక్షణం మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారురు. గత ఏడాదితో పోల్చినప్పుడు ఈ ఏడాది సగానికి పడిపోయాని, పెట్టుబడులు గత ఏడాదికంటే రెంటింపయ్యాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఆందోళన నిర్వహించారు. మిర్చికొనుగోళ్లను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. మిర్చిమార్కెట్ను ముట్టడించే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. రైతులకు పోలీసులకుమధ్య స్వల్పతోపులాట జరిగింది. పెద్ద సంఖ్యలో రైతులు హాజరుకావడంతో విధిలేక పోలీసులు మార్కెట్లోకి అనుమతించారు. రైతు సంఘం, సి.పి.ఐ నాయకులు రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యరగర్ల హన్మంతరావు ఆందోళన కారుల దగ్గరకు వచ్చి అధికారులు, వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని ధర పెంపుకు సంబంధించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతుల నుద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ మిర్చిబోర్డు ఏర్పాటుతోనే మిర్చి ధరలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతస్తుతం రోజురోజుకు మిర్చిధర పడిపోతుందని నాఫెడ్ను రంగంలోకి దించి మిర్చిని క్వింటా ఒక్కంటికి రూ.25 చొప్పున కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మిర్చి ధర తగ్గింపుకు సంబంధించి పాలకులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. పెట్టుబడి ఆధారంగా మద్దతు ధరను నిర్ణయించాలని అనేక సంవత్సరాలుగా ఆందోళనలు జరుతున్నప్పటికీ పాలకులు స్పందించడం లేదన్నారు. కేంద్రప్రభుత్వం వ్యవసాయరంగం పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నదని, రైతుల సంక్షేమాన్ని పూర్తిగా మరచిపోయిందని హేమంతరావు ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పోరేట్లకు అప్పగించాలని కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. నూటికి 60శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరకపోతుంటే పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. వ్యవసాయ ఉత్పత్తి ధరలను స్థిరీకరించి సాగుకు గిట్టుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.మిర్చి ధర తగ్గింపు విషయంలో వ్యాపారులు, అధికారులు సిండికేట్గా మారుతున్నారని ఆయన తెలిపారు. మిర్చిధర తగ్గింపు పైచర్యలు తీసుకొని పక్షం మార్కెట్లో వ్యాపార లావాదేవీలను స్తంబింప చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా



సహాయకార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలాన, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళావతి, మిడికంటి చిన్న వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, జాగర్లమూడి రంజిత్, ఏపూరి రవీంద్రబాబు, మందడపు రాణి రైతు సంఘాల నాయకులు పుచ్చకాయల సుధాకర్, బానోత్ రామ్కోటి, నూనెశశిధర్, బాగం ప్రసాద్, కూచిపుడి రవి, తుల్లూరి ప్రసాద్, ఇటికాల రామకృష్ణ, యడ్లపల్లి శంకరయ్య, పొద్దుటూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల కుల ఆరాధ్యదైవం శ్రీ లింగమంతుల స్వామి..



లక్షలాదిగా తరలివచ్చి పెద్దగట్టు జాతరను విజయవంతం చేయాలి..
తెలంగాణ యాదవ సంఘం వ్యవస్థాపక జిల్లా ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు యాదవ్
యాదవులు లక్షలాదిగా కుటుంబ సమేతంగా తరలిరావాలి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్)

యాదవుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరను భక్తి శ్రద్ధలతో విజయవంతం చేసేందుకు యాదవులు కుటుంబ సమేతంగా లక్షలాదిగా తరలిరావాలని "తెలంగాణ యాదవ సంఘం" వ్యవస్థాపక జిల్లా ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు యాదవ్ పిలుపునిచ్చారు. ఖమ్మంలో సోమవారం రాత్రి జరిగిన యాదవుల అత్యవసర సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని దురాజ్ పల్లిలో మరో కుంభమేళాను తలపించేలా, తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన శ్రీ లింగమంతుల పెద్దగట్టు జాతర తెలంగాణ యాదవ సంఘాల ఆధ్వర్యంలో యాదవుల పవిత్ర దైవమైన శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతరను విజయవంతం చేసేందుకు ఖమ్మం జిల్లాలోని యాదవులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి జాతరను విజయవంతం చేయాలని తెలంగాణ యాదవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చింతల ఉపేందర్ యాదవ్, జిల్లా వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు యాదవ్ లు పిలుపునిచ్చారు. యాదవుల పవిత్ర దైవమైన శ్రీ లింగమంతుల స్వామి(పెద్దగట్టు) జాతరను యాదవులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని తెలిపారు. రెండు సంవత్సరాల కొకసారి జరిగే ఈ జాతర ఫిబ్రవరి 16 నుండి 20వ తారీకు వరకు ఐదు రోజులపాటు ఘనంగా జరుగుతుందన్నారు. తెలంగాణలో పెద్దగట్టు జాతరకు



సుమారు 20 లక్షల మంది పాల్గొంటారని, లక్షలాదిమంది యాదవులు మేకపోతుల బలిదానంతో ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ జాతరను అనాది నుండి యాదవులు వంశపారపర్యంగా క్రమం తప్పకుండా జరుపుకుంటామని తెలిపారు. పెద్దగట్టు జాతరలో శ్రీ లింగమంతుల స్వామి వారిని కొలుచుకుంటే అనుకున్న కోరికలు తీరుతాయని యాదవుల ప్రధాన విశ్వాసం అన్నారు. ఎంతోమంది యాదవులు, ఇతర ప్రజలు అటువంటి అనుభూతి పొందారని వారు పేర్కొన్నారు. ఈ జాతరకు కుటుంబ సమేతంగా పిల్లలతో వస్తున్న యాదవులకు, ఇతర ప్రజలకు త్రాగునీరు, విద్యుత్, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించి, భద్రత, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, ఎటువంటి అవాంఛనీయ, అసాంఘిక సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మొదటి (1) ప్రాధాన్యత

## ఓటు బ్యాలెట్ నెంబర్ 8 పై వేసి గెలిపించండి...

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతా.. ఎమ్మెల్సీ అభ్యర్థి గోపాల్ రెడ్డి పన్నాల




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలంగాణ జన సమితి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి గోపాల్ రెడ్డి పన్నాల కు మొదటి (1) ప్రాధాన్యత ఓటు బ్యాలెట్ నెంబర్ 8 పై వేసి గెలిపించాలని కోరారు . తను ఉద్యమ సేవకుడు అని , ఆయన పని చేసిన ప్రతి పాఠశాలను అంకితభావంతో అభివృద్ధి చేసి , ఉత్తమ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు ఉండి , ఏపీటీఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఉపాధ్యాయుల సమస్యలు నా దృష్టికి తీసుకొచ్చినప్పుడు వాటిని పరిష్కరించడం జరిగిందని , పదవి విరమణ పొందిన తర్వాత కూడా ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు పోరుడిగా సామాజిక సమస్యల పట్ల స్పందించి పనిచేస్తున్నానని కావున తనకు మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు , జిల్లా కన్వీనర్ వి.బాబు , ఖమ్మం జిల్లా టీజేఎస్ నాయకులు ఎస్.కె సర్దార్ , బెల్లంకొండ నాగేశ్వరరావు , జంగాపల్లి రవి , బట్టు రాజేందర్ నాయక్ , గుర్రాల నాగేంద్రరావు , ప్రసాద్ , నరసింహారావు , నల్గొండ జిల్లా టీజేఎస్ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు , యాదవ్ కట్ల జగన్నాథం , ప్రవీణు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే 'స్థానిక' ఎన్నికల్లో కాంగ్రెస్

# సత్తా చాటాలి




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఫిబ్రవరి 18:

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ప థకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయ దుందుభి మోగించి కాంగ్రెస్ సత్తా చాటాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని గబ్బెట, కన్నాయిపల్లి, భాంజీపేట, శ్రీమన్నారయణపురం గ్రామాలలో మంగళవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశాలలో ఆయనతో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చంద రెడ్డి పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అంకిత భావంతో కృషి చేయాలని, అండా లో భాగంగా ప్రతీ గ్రామంలో యువజన విభాగం, సోషల్ మీడియా కమిటీలను ఎన్నుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ గా తీర్చిదిద్దుకోవచ్చునని, స్థానిక సంస్థల ఎన్నికలలో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, నాయకులు లింగాజీ, నామాల బుచ్చయ్య, మంద రమేష్, గొరిగె రవి. లోనే శ్రావణ్ కుమార్, పగిడిపల్లి కృష్ణ, గొరిగె ఇస్తారి, బిక్షపతి, రాజ్కుమార్, షబ్బీర్ మియా, కావటి భాస్కర్, తూడి సుదర్శన్, తిప్పారపు రవిందర్, మాచర్ల శ్రీ నివాస్, బంద కుమార్, గంగిడి లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డిని

## మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ తల్లాడలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 18 (అక్షరంన్యూస్)



ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం తల్లాడ పట్టణంలో ప్రారంభించడం జరిగింది తల్లాడ మండల అధ్యక్షుడు నాగులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ పుల్లారావు యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంబూరి మాట్లాడుతూ ముందుగానే కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఓటమిని అంగీకరించి వాళ్ల అభ్యర్థులను నిలపలేదని ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ మూడు స్థానాలను కైవసం చేసుకుంటుందని ఉపాధ్యాయ గొంతుకై సర్వోత్తమ రెడ్డి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తారని తప్పకుండా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి ని మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తల్లాడ పట్టణంలోని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ దామోదర ప్రసాద్ మరియు ఇతర ఉపాధ్యాయులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు నాయుడు, రాఘవరావు, సుదర్శన మిత్రా, మట్టా ప్రసాద్, సాయిచంద్, కృష్ణారావు,

# 'పది' విద్యార్థులకు అల్పాహారం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి /18 వైరా (అక్షరంన్యూస్)**

వైరా మండల పరిధిలోని పాలడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులకు మంగళ వారం పాఠశాల పూర్వ విద్యార్థులు మోదుగు వినోద్ కుమార్, కాకాని శ్రీవాణి లు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం అల్పాహారం అందించటం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. పాఠశాలలో అప్పటి పాఠశాల ఉపాధ్యాయులు, ప్రస్తుత మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అందించిన స్ఫూర్తితో తాము విద్యనభ్యసించామని, చదువుకునే విద్యార్థులు ఉంటే తమకెంతో ఇష్టమని విద్యార్థులకు ప్రభుత్వం అందించే అల్పాహారంతో పాటు, తాము ఒకరోజు అందించాలని నిర్ణయం తీసుకున్నామని ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేస్తే చట్ట పరంగా చర్యలు..

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం స్థానిక కమాన్ బజార్ నందు గల పెయిన్ రిలీఫ్ అక్యూ పంకచర్ ఆసుపత్రి ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి ఆకస్మికంగా తనిఖీ చేసి, రిజిస్ట్రేషన్ లేకుండా ఎలా ప్రాక్టీస్ చేస్తారని, ఆ సమయంలో డాక్టర్ గా చెప్పబడుచున్న పి. విజయభాస్కర్ లేడు. అతనికి సంబధంచి అర్హతలు లేవని గుర్తించి వెంటనే సీజ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. తగిన అర్హతలు లేకుండా వైద్యం చేయటం నేరమని, అర్హత ఉంటే ఆలోపతిక్ చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించాకొని ప్రాక్టీస్ చేయాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేస్తే చట్ట పరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ సైదులు, పిఓ(సిహెచ్ ఐ) డాక్టర్ చందునాయక్, డెమో సాంబశివరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం



**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ ఫిబ్రవరి12/ అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊటుకూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధా న్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన త రపున ప్రచారాన్నినిర్వహించారుఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీటీసీ షేక్ సఖావత్ అలి సయ్యద్ గఫార్ తదితరులు పాల్గోన్నారు

# మహిళా గ్రూపు కార్యాలయానికి మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ కు వినతిపత్రం

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 18(అక్షరం న్యూస్)**

ఐకేపీ స్త్రీశక్తి కార్యాలయం కు వసతుల కొరకు కలెక్టర్ కు వినతి:ఓదెల మండలంలోని మల్లికార్జున మండల సమైక్య స్త్రీ శక్తి కార్యాలయం నందు మండలం ఎక్సలోని మహిళా సంఘ సభ్యులతో సమావేశం లు జరుగుతూ ఉంటాయి మహిళలకు సంబంధించిన సంఘాలు, గ్రామ సంఘాలు ,మండల సమైక్య కార్యకలాపాలు నిర్వహిస్తాం కార్యాలయంలో నీటి వసతి లేదు మరుగుదొడ్డి ఒకటే ఉన్నందున మహిళలు సమావేశం కు వచ్చినప్పుడు మరియు కార్యాలయంలో పనిచేసే మహిళా సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారు కావున కార్యాలయానికి మరుగుదొడ్డి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కి ఏపీఎం వినతి పత్రం అందజేశారు



# మాజీ కౌన్సిలర్ ఉషారాణిని సన్మానించిన ఆశ వర్కర్లు



**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 18 /అక్షరం న్యూస్:**

నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి కౌన్సిలర్ గా వార్డులో అనేక సేవలు అందించారని ఆశా వర్కర్లు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగిలో హెల్త్ డిపార్ట్మెంట్ ఆశా వర్కర్లు మాజీ కౌన్సిలర్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ.. తాను కౌన్సిలర్ గా అనేక సేవా కార్యక్రమాలను చేయడం జరిగిందని గుర్తు చేశారు. స్థానికంగా అభివృద్ధి చేయడమే కాకుండా ప్రజలకు సంక్షేమ ఫలాలను సైతం అందించేందుకు చొరవ చూపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు లతా, శంకరమ్మ, అరుణ, సుజాత, జ్యోతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను సన్మానించిన డిసిసిబి చైర్మన్లు..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్)**

జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు మరియు సహకార సంఘాల పదవీ కాలాన్ని ఆరు నెలలు పాటు పొడిగించి నందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను కలిసి పుష్ప గుచ్చా లిచ్చి శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్లు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కను సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు ఉన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధునిక సాంకేతికత మైనింగ్ రంగంలో మరింత విస్తృతపరచాలి




## క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో అవకాశాలపై సింగరేణి అధ్యయనం ఎంఈఏఐ జాతీయ సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మన దేశాన్ని 2047 నాటికి అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని... ముఖ్యంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై సింగరేణి ఆధ్వర్యంలో అధ్యయనానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారిస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు , ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని, రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో "ఖనిజ అన్వేషణ: ఆత్మనిర్భర్ వికసిత భారత్ %-% 2047 వైపు ముందడుగు" అన్న అంశంపై హైదరాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు.

లిథియం, కోబాల్ట్, నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు. ముఖ్యంగా మన దేశాన్ని 2070 నాటికి నెట్ జీరో గా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరమన్నారు. వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు వేయొచ్చన్నారు. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ లాంటి అత్యాధునిక సాంకేతికతలను మైనింగ్లో విస్తృతంగా ఉపయోగించుకోవాలన్నారు. అక్రమ మైనింగ్ను నిరోధించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడవచ్చన్నారు. ఈ సదస్సులో ఎన్ ఎం డీ సీ డైరెక్టర్(కమర్షియల్) వి.సురేశ్, డైరెక్టర్ (టెక్నికల్) , ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ వినయ్ కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్, సలహాదారు ఎ.కె.శుక్లా, విశ్రాంత డైరెక్టర్ సత్పతి, ఎన్ ఎల్ సీ విశ్రాంత సీఎండీ శ్రీ సురేంద్ర మోహన్ మాట్లాడారు. సింగరేణి జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ ఎస్డి.ఎం.సుభానీ, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.




# సిపిఎం పార్టీలోకి యూత్ భారీ చేరికలు...

## కార్పొరేషన్ ఎన్నికలే టార్గెట్ – నున్నా, శ్రీకాంత్, విక్రమ్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్)**

రానున్న ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా ప్రజ సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు చేసి రాబోయే నగర కార్పొరేషన్ ఎన్నికల్లో అధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ప్రకటించారు. మంగళవారం ముస్తఫా నగర్ సెంటర్ లో జరిగిన సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీలో భారీ సంఖ్యలో చేరిన యూత్ సభ్యులకు మెడలో ఎర్ర జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఖమ్మం నగరంలో భూ ఆక్రమణలు, భూకబ్జాలు, అభివృద్ధి పేరుతో నాసిరకం పనులు , సామాన్య పౌరులపై దాడులు లాంటివి సంఘటనలు జరిగినప్పుడు కేవలం సిపిఎం పార్టీ నాయకులే మాత్రమే వాటికీ వ్యతిరేకంగా పోరాటాలు చేసి అక్రమ కేసులు ఎదుర్కొన్నారు అని స్పష్టం చేశారు . గత ఖమ్మం మున్సిపల్ నాటి కాలంలో చిర్రవూరి లక్ష్మీనర్సయ్య మరియు సమీనా ఆఫ్రోజ్ మున్సిపల్ ఛైర్మన్ లుగా పనిచేసి నీతిగా, నిజాయితీగా పరిపాలన అందించారు అని తెలిపారు. ఖమ్మం నగరం అభివృద్ధి కోసం ఆనాడు కాలంలోనే సిపిఎం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి కృషి చేశారు అని పేర్కొన్నారు. తర్వాత కాలంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజలపై భారాలు వేశారని విమర్శించారు. ఖమ్మం నగరంలో ప్రజా సమస్యలపై నికరంగా, నిజాయితీగా గత కొన్ని సంవత్సరాలుగా రోజు వారి ఆందోళన చేసి పలు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసిన పార్టీ సిపిఎం పార్టీ మాత్రమే చేసింది అని వారు స్పష్టం చేశారు . రానున్న కాలంలో కూడా నగరంలో సమస్యలు పరిష్కారం కావాలంటే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లోసిపిఎం పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలుపించుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు . నగరంలో జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని తెలిపారు. ప్రజల కోసం, ప్రజలే మధ్యే వుంటూ పోరాటాలు చేసే అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. నగరంలో అనేక ప్రజా సమస్యలు వున్నాయని వాటిని పరిష్కారం చేయడంలో అధికారులు విఫలం అయ్యారు అని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే వారికి మాత్రమే ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం ఏ జబ్బర్, ఎస్ కె మీరా సాహిబ్, షేక్ బషీర్, వన్ టౌన్ కార్యదర్శి ఎస్ కె నాగులు మీరా , నాయకులు హర్షా (చింటూ) , చింతల రమేష్, కూరపాటి శ్రీను , ఎస్ కె బేగం, భాగం అజిత, పి.రవి, ఎస్ కె సత్తార్, ఆర్ నాగరాజు ,అంబటిపూడి సుధాకర్, వొమ్మినేని రాంబాబు, పి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





# అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన కుటుంబానికి చేయూత నిచ్చిన ఎ సి పి

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 18ం(అక్షరం న్యూస్)**



పోలీసులు ప్రజల రక్షణకే కాకుండా వారి కష్ట సమయంలోనూ ప్రజలకు తోడుగా నిలుస్తున్నారు. ప్రమాదవ శాస్తూ ఇల్లు కాలిపోయిన మాజీ హెూంగార్డు మాటూరి విజయ్ కుటుంబాన్ని మంగళవారం పెద్దపల్లి ఏసిపి చేయితనిస్తూ పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారుఓదెల మండలం కోలనూర్ గ్రామంలో నిన్న జరిగిన ప్రమాదవశాతు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి%శీ%ది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.. ఘటన స్థలాన్ని మంగళవారంఎ సి పి గజ్జి కృష్ణ , సుల్తానాబాద్ సి ఐ జి సుబ్బా రెడ్డి , పోత్కపల్లీ ఎస్ఐ దికొండ రమేష్ పరశిలించారు. పోలీసులు మీ కోసంలో బాగంగా ఇళ్లు కోల్పోయిన మాజీ హెూం గార్డ్ కీర్తి శేషులు మాటూరి విజయ్ బార్య స్వర్ణ లతాకు ఆర్థిక సహాయం గా . 10,000/-, 75 కిలోల బియ్యం, నెల రోజులకు సరిపోవు నిత్యావసరాల సరుకులు అందజేసి తమలో ఉన్న మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సి ఐ జి సుబ్బా రెడ్డి పోత్కపల్లీ ఎస్ఐ దికొండ రమేష్ ఏఎస్ఐ రత్నాకర్ పోలీస్ సిబ్బంది గ్రామస్థులు, పాల్గొన్నారు.

# గోదావరిఖని రీజియన్ ఎస్బిఐ వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజియన్ స్పోర్ట్స్ మీట్ మంగళవారం సాయంత్రం ఎన్ టి పి సి జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ లో ప్రారంభమైంది. చెస్ క్యారమ్స్ షటిల్ బ్యాడ్మింటన్ టేబుల్ టెన్నిస్ మొత్తం నాలుగు ఇండోర్ గేమ్స్ లో 42 బ్యాంకుల నుంచి 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను రీజినల్ ఏజీఎం రవీంద్ర కుమార్ సింగ్ హెచ్ ఆర్ జి ఎం విజయ రావు ప్రారంభించారు. రెండు రోజులపాటు ఈ క్రీడలు జరుగుతాయి. ఈ పోటీలను ప్రారంభించిన అనంతరం రవీంద్ర కుమార్ సింగ్ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒత్తిడిలో అనుభవిస్తూ పనిచేస్తున్న సిబ్బందికి క్రీడా పోటీలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ప్రతి ఏటా జరిగే ఈ క్రీడా పోటీల్లో అందరూ పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓడినవారు మరో గెలుపు కోసం ప్రయత్నించాలని సూచించారు. ఈ పోటీలలో బ్యాంకు అధికారులు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మురుగు నీరు నిలిచిపోకుండా శిథిలమైన నాలాలను పునర్నిర్మించేందుకు చర్యలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.**

రామగుండం పురపాలక సంస్థలోని అన్ని డివిజన్లో మురుగునీరు నిలిచిపోకుండా శిథిలమైన నాళాలను పునర్ నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 10, 38, 39 డివిజన్ లలో పర్యటించి ఉపరితల కాలువలను పరిశీలించారు. 2 ఎ ఇంక్ లైన్ మోరీ వద్ద శిథిలమైన నాలా కారణంగా మురుగు నీరు నిలిచిపోయిన నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షా కాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా వరద నీటి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. 39 వ డివిజన్ లోని ఎన్ టి పి సి డంపింగ్ యార్డ్ ను పరిశీలించి చెత్త పేరుకుపోకుండా కుప్పలను ఎప్పటికప్పుడు తొలగి%శీ%చాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్దంగా చెత్తను తగలబెట్టరాదని అన్నారు.ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎస్ ఇ శివానంద్ ,డి ఇ ఇ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలను అభినందించిన కలెక్టర్ శ్రీ కోయ హర్ష



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 18(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పొత్కపల్లి హై స్కూల్ నుండి ఐదుగురు విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడ పోటీల్లో ఎంపికైన విద్యార్థులను మంగళవారం మండల కేంద్రానికి అకస్మికంగా పర్యటన సందర్భంగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ కోయ హర్ష ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పాలన అధికారి కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ చదువులతో పాటు విద్యార్థులకు క్రీడలు కూడా ఎంతో అవసరమని క్రీడలతో క్రీడా స్ఫూర్తి క్రీడ ప్రతిభను కనపరచాలని అన్నారు ప్రతి విద్యార్థి ఒక యజ్ఞంలో చదువుకొని ప్రతి క్రీడల్లో పాల్గొని తమ సత్తా చాటాలని దేశానికి ఒక దీక్షిత్ గా నిలవాలని తెలిపారు ఓదెల మండలం విద్యాధికారి మరియు ప్రధానోపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో టిడిపి సభ్యత్వ నమోదు చేసిన.. కొండబాల కరుణాకర్ కి ఘన సన్మానం..

### కొండబాల కరుణాకర్ ను అభినందించిన .. రాష్ట్ర కమిటి నాయకులు బక్కని నరసింహులు నన్నూరి నర్సిరెడ్డి



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా లో తెలుగు దేశం పార్టీ లో ఎక్కువ మందిని సభ్యులుగా పాలేరు నియోజకవర్గం ప్రతి మండలం ఊరూరా తిరిగి సభ్యత్వాలు చేర్పించిన సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కొండబాల కరుణాకర్ ని సన్మానం చేసిన రాష్ట్ర కమిటి నాయకులు బక్కని నరసింహులు నన్నూరి నర్శిరెడ్డి అభినందించారు.

# ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు ? కట్టుదిట్టంగా అమలు చేయాలి

**... రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి -విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా సరఫరా కొనసాగించాలి**
**రైతు భరోసా పై గ్రీవెన్స్ సెల్ ను జిల్లాలలో ఏర్పాటు చేయాలి -5 రోజులలో అదనపు భూ వివరాల నమోదు పోర్టల్ లో పూర్తి చేయాలి**
**ప్రతి నీటి చుక్కను వినియోగించుకొని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి -వేసవిలో త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు**
**ఎన్నికల కోడ్ తర్వాత రేషన్ కార్డుల పంపిణీ కు సన్నద్ధం కావాలి -ప్రజలు పదే పదే రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు**
**ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**





**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 18 అక్షరం న్యూస్**

ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.మంగళవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణులి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు , డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై ముఖ్య కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై లిరాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ,లి గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15 వేల 623 మెగా వాట్లు ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు. సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని,ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు.

రైతు భరోసా పై లిసీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,లి వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడి సహాయం అందిందని, 63% పట్టాదారులు సహాయం పొందారని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమి గా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, నేడు వాటిని సరి చేసే అవకాశం రైతు భరోసా పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసా పోర్టర్ లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసా పై ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పి.ఎ.సి.ఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు.యాసంగి సాగు నీటి సరఫరా పై లిసీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,. ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు.

ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కపాడేందుకు కృషి చేయాలని అన్నారు.వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై లిసిఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ,లి మిషన్ భగీరథ ద్వారా 25 వేల హాబిటేషన్స్ కు త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు.

రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై లిసీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ,లి ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ , మహబూబ్ నగర్ జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్క్రూట్ ని ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ ..

## వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4 వ మహాసభను జయప్రదం చేయండి...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 18 (అక్షరంన్యూస్)**



తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రి. నెం:-ఈ1917 (టి యు సి ఐ అనుబంధం) రాష్ట్ర నాలుగో మహాసభ ఫిబ్రవరి 21న రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మం లో జరుగుతుందని ఈ మహాసభజయప్రదం చేయాలని ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.మంగళవారం తల్లాడ పట్టణంలో హమాలిఅండ్ మిల్ వర్కర్స్ యూనియన్ తల్లాడ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మహాసభగోడపత్రిక ఆవిష్కరించటం జరిగింది ఈ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 5 లక్షల పైగా వివిధ రంగాల్లో హమాలి కార్మికులు ఎగుమతి దిగుమతి లు చేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ రైస్ మిల్ సివిల్ సప్లై ఎఫ్ సి ఐ గ్రానైట్ మార్బుల్ ప్రభుత్వ ప్రైవేటు గోడౌన్లో గ్రైన్ మార్కెట్ ఆర్టీసీ ట్రాన్స్పోర్ట్ బజార్ హమాలి జట్టు ముఠా కళాసి దడవాయి లాంటి పేరుతో వీరిని పిలుస్తారు హమాలీలు ఒక్కరోజు ఎగుమతులు దిగుమతులు నిలుపుదల చేస్తే ఎక్కడ పని అక్కడ ఆగిపోతుంది కానీ పాలకులు నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన కల్పించకపోవడం దుర్మార్గమైన చర్య చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమ దోపిడీకి గురవుతున్నారు. అంతేకాకుండా అమాలి కార్మికుల యొక్క వేతన ఒప్పందాలు వ్యాపార వర్గాల దయాదాక్షిణాలపై ఆధారపడి ఉన్నాయి పని భద్రత హక్కులు లేకపోవడం చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని అనేకసార్లు ఈ రాష్ట్రంలో కార్మికుల ఓట్లతో గెలిచిన మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారుల దృష్టికి తెచ్చిన గత ప్రభుత్వాలు పట్టించుకోకపోగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణి కొనసాగిస్తుంది. కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు సమస్యలు పరిష్కారం కోసం అనేక కమిటీలు వేసిన ఫలితం లేకుండా పోయింది నేటి తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా హమాలీలకు సంక్షేమ బోర్డు కార్మిక చట్టాలు అమలు చేస్తామని చెప్పి సంవత్సరం దాటిన హమాలీలకు ఇలాంటి చట్టాలు చేయలేదు. అదేవిధంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీలకుధరలు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం సంఘాలు ఎక్కడైతే నిజాయితీగా ఉంటే అక్కడ మాత్రమే హమాలీలకు వేతనాలు పెరుగుతున్న పరిస్థితి ఉంది. కావున తమకు ప్రస్తుతం ఉన్న చట్టాలు మరియు సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేశాం ఈ ఉద్యమాలను సమీక్ష చేసుకోని భవిష్యత్తు ఉద్యమాల నిర్వహణ కోసం ఫిబ్రవరి 21నరామనర్సయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మం లో తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలకు అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియా హమాలి సంఘం తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు పటాన్ నాగుల్ మీరా రమణ సిహెచ్ రామకృష్ణ సిహెచ్ రాఘవ రాఘవరావు నాగేశ్వరరావు రంగారావు వెంకటేశ్వర్లు టి శ్రీను కృష్ణయ్య రాఘవ బడే మియా నరేష్ వెంకన్న నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ చైతన్య సదస్సు



భద్రాద్రి కొత్తగూడెం / ఇల్లందు / ఫిబ్రవరి 18/ అక్షరం న్యూస్ –

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, గొల్లపూడి భానుమతి మాట్లాడుతు, రైతులు విత్తనాలు మరియు పురుగు మందులు పురుగులు కొనుగోలు సమయంలో కచ్చితంగా లైసెన్స్ షాపులోనే తీసుకోవాలని, అలాగే విత్తనాలు కొన్న, పురుగు మందులు కొన్న కచ్చితంగా రసీదు తీసుకోవాలని వారు సూచించారు.ఆళ్ళపల్లి మండలం పెద వెంకటాపురం రైతుల అభ్యర్ధన మేరకు, త్రీఫేస్ మోటార్ కరెంట్ లైన్, మరియు రోడ్డు, సంబంధిత విషయాలుఅధికారుల ద్వారా, తక్షణమే న్యాయం జరిగేటట్లుగా చూస్తాము అని, అలాగే యువత మత్తు పదార్థాల కు బానిసలకు కాకుండా, సన్మార్గం వైపు నడవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మరియు మోటార్ వెహికల్ లైసెన్సు ఉండాలి అని, అలాగే ఇన్సూరెన్స్ కూడా ఉండాలని, ఒకవేళ వారికి లేనట్లయితే, 50 నుంచి 100 మంది ఉన్నట్లయితే వారికి ఇన్సూరెన్స్ కంపెనీ పిలిచి ఇన్సూరెన్స్ కలిపిస్తామని, అలాగే ఆర్టీఏ వారిని పిలిచి లైసెన్స్ కూడా ఇప్పించడంజరుగుతుందని పేర్కొనడం జరిగింది. మారుమూల గ్రామాలలో జరిగే బాల్య వివాహాలు పద్ధతిని ప్రోత్సహించకూడదని, అలా ఎవరైనా జరిపితే, వివాహము చేసిన వారిపైన, ఆవివాహానికి హాజరైన వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే బాల బాలికలను ఎవరైనా బాల కార్మికులగా పనిలోచేర్చుకుంటే, వారి పైన చట్టారీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు పేర్కొనడం జరిగింది. కార్యక్రమం అనంతరం ఆళ్లపల్లి మండలంలో ఉన్న వసతి గృహాలను తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని హాస్టల్ వార్డెన్లను సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, పి ఎల్ వి గుండె బోయిన రామకృష్ణ, వ్యవసాయ అధికారి, ఏవో, కే అనిల్ కుమార్, ఏ.ఈ.ఓ. రావూరి విజయ వంశీ, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, మండలంలోని ఆళ్లపల్లి, ఇప్పన పల్లి, పెద్ద వెంకటాపురం, రామానుజగూడం, మైలారం, పాతూరు, ఈ గ్రామ రైతులు మరియు గ్రామ పెద్దలు యువకులు, గోగ్గెల లక్ష్మయ్య, జార రాజేందర్,ఈసం వెంకయ్య, కుంట వెంకటరాములు, గౌరబోయిన సుబ్బారావు, నాగపాణి, కండె రామ్మూర్తి, గాద రాజు, చెన్నయ్య, సందీప్, మహేష్, రవి,నవీన్, చందు,ప్రదీప్, శ్రీను, శేఖర్, తదితర గ్రామ పెద్దలు రైతులు, మరియు యువకులు, విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాటు సారా విక్రేతల బైండోవర్...



పెద్దపల్లి జిల్లా/ ముత్తారం/ ఫిబ్రవరి 18 (అక్షరం న్యూస్) :

ముత్తారం మండల తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి ఎదుట నాటు సారా విక్రయిస్తున్న ఇద్దరినీ మంగళవారం బైండోవర్ చేశారు. ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం మండలంలోని లక్కారం, కాశిపేట, పోతారం, దాడులు నిర్వహించిగా అనుమానిత వ్యక్తుల ఇండ్ల వద్ద సోదాలు నిర్వహించారు. లక్కారం గ్రామంలో ఓ మహిళా నాటు సారాయి అమ్మకాలు జరుపుతుండగా పట్టుకొని మహిళపై కేసు నమోదు చేసి తనతో పాటు గతంలో నాటు సారాయి రవాణా చేసిన వ్యక్తులను తహసీల్దార్ ఎదుట సంవత్సరం కాలానికి లక్ష రూపాయల పూచీకత్తుతో బైండోవర్ చేసినట్లు తెలిపారు. మండలంలో నాటుసారా బెల్ట్‌షాపులు నడిపిస్తే చట్టపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సెల్ టవర్ పనులు నిలిపివేయాలని గ్రామస్తుల ఆందోళన....



పెద్దపల్లి జిల్లా/ ముత్తారం/ ఫిబ్రవరి 18( అక్షరం న్యూస్): ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో సెల్ టవర్ నిర్మించొద్దటూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గృహాల మధ్యలో సెల్?టవర్ నిర్మించడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ అభ్యంతరాలు తెలుసుకోకుండా టవర్ నిర్మించేందుకు అధికారులు ఎలా అనుమతిచ్చారని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. ఇళ్ల మధ్య సెల్‌టవర్ నిర్మాణం వల్ల రేడియేషన్ ప్రభావంతో కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో ఖాళీ స్థలాలు ఉన్నప్పటికి జనావాసాల మధ్య నిర్మాణం తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు. టవర్ స్థల యాజమాని గేట్లకు తాళం వేసి లోపల పనులు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఆందోళనలు బేఖాతరు చేసి నిర్మాణం చేపడితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

## పరివర్తన యశోదా ఫౌండేషన్ సేవా సమితికి ఆల్ పెన్షనర్స్ 25 కేజీల బియ్యం అందజేత



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఫిబ్రవరి 18/ అక్షరం న్యూస్ : పట్టణంలోని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి కృష్ణమూర్తి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎంవిఎస్ఎస్ నారాయణ. ఆధ్వర్యంలో పరివర్తన యశోదా ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షుడు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు కి25 కే జి ల మంచి రకం బియ్యం ను అందజేశారు. ఎన్నో చీకటి బ్రతుకులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు యశోదా ఫౌండేషన్ వారు చేస్తున్న ప్రయత్నానికి మా వంతు సహకారంగా అందించే ఈ చిరు సహాయం పేదల జీవితాలలో వెలుగులు నింపుతుందని ఆశిస్తూ మా మాలాగే ప్రతి ఒక్కరూ సహకరిద్దాం – సేవ చేద్దాం – అండగా ఉందాం అని అభిప్రాయపడుతూ ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి యశోదా ఫౌండేషన్కు సహకరిస్తారని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు. కె ఎస్ ఎల్ వి ప్రసాద్. డి కృష్ణమూర్తి ఎం వి ఎస్ ఎస్ నారాయణ. నాళం సత్యనారాయణ. సిహెచ్ సుబ్బయ్య చౌదరి .ఎస్ రాజబాబు. టి శివ ప్రసాద్. ఐలయ్య. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. మాదిరెడ్డి రామ్మోహనరావు.చుక్కా రాంబాబు. బి రాజు. పరిటాల సుబ్బారావు. పంపన సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థిని చదువు కోసం ఆర్థిక సాయం

- **ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి**
- **ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్. అక్కినేని లోకేష్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 18/ అక్షరం న్యూస్ :

పట్టణం లోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన పేద విద్యార్థిని గుండిపూడి ఛార్మిల భద్రాచల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాలలో బైపిసి మొదటి సంవత్సరం చదువుతుంది. బాగా చదువుకోవాలన్న ఆకాంక్ష తపన ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువు కష్టంగా మారింది. గత కొంతకాలంగా తల్లిదండ్రుల యొక్క ఆరోగ్యం బాగోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో విద్యార్థి యొక్క చదువు కష్టంగా మారడంతో పేద విద్యార్థి చదువు కోసం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ ప్రముఖ క్రిటికల్ వైద్య నిపుణులు డాక్టర్ అక్కినేని లోకేష్ చేతుల మీదుగా పేద విద్యార్థినికి 23000/– వేల రూపాయలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ అక్కినేని లోకేష్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేద విద్యార్థినికి నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. అలాగే విద్యార్థిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరారు. ప్రశాంతత వాతావరణంలో ఎగ్జామ్స్ మంచిగా రాయాలని కోరారు. అలాగే ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఎల్ బి టి పెయింట్స్ యజమానులు సెట్టి. వేణు రాజ్, వి.వి. సూర్య తేజ , అబ్దుల్ ఊఫర్ లను , ట్రస్ట్ సభ్యులను అభినందించారు.

అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ పేద విద్యార్థినికి చదువుకోవాలని తపన ఆకాంక్ష ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి ట్రస్ట్ సభ్యులు 8000 రూపాయలు ఎస్ ఎల్ బి టి పెయింట్స్ 10000 రూపాయలు శ్రీ సురక్ష హాస్పిటల్. డాక్టర్ అక్కినేని లోకేష్ డాక్టర్ సూరపనేని. శ్రీ క్రాంతి లు 5000 రూపాయల సహకారంతో పేద విద్యార్థినికి 23 వేల రూపాయలు మొదటి సంవత్సరం చదువు కోసం అందజేశామని తెలిపారు. పేద విద్యార్థిని చదువు కోసం అడగగానే స్పందించి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన డాక్టర్స్ కి , అలాగె ఎస్ ఎల్ బి టి పెయింట్స్, ట్రస్ట్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థిని బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. చదువుకు పేదరికం అడ్డు కాదని అన్నారు.ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం కోసం నిరంతరం కృషి చేస్తే విజయం సొంతం అవుతుందని అన్నారు. భవిష్యత్తులో డాక్టర్ అవ్వాలనే లక్ష్యంతో బాగా చదివి వైద్య విద్యలో రాణించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, సాయికుమార్, కోమటిరెడ్డి చైతన్య, జె.నాగరాజు, బూరం నవీన్ , ఎడ్విన్ కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలు ముందుకు తీసుకుపోవడమే కామ్రేడ్ బండారు తులసికి ఇచ్చే ఘన నివాళి

- **సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మచ్చ వెంకటేశ్వర్లు**
- **పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బండారు తులసి 8వ వర్ధంతి లో పాల్గొన్న పార్టీ జిల్లా నాయకులు**

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఫిబ్రవరి 18/ అక్షరం న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను కదిలించి ప్రజా పోరాటాలు నిర్మించడమే అమరజీవి కామ్రేడ్ బండారు తులసికిచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మహిళా శాఖ కార్యదర్శి, ఐద్వా నాయకులు అమరజీవి కామ్రేడ్ బండారు తులసి 8వ వర్ధంతి సభ పార్టీ పట్టణ



కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల ప్రాధాన్యత మరింత పెరిగిందని అన్నారు. నేడు సమాజంలో పేదరికం, అసమానతలు, నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఈ సమస్యలపై మాట్లాడేది, పోట్లాడేది సిపిఎం మాత్రమేనని అన్నారు. దేశంలోని పాలకులు కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకు అనుగుణంగా నూతన ఆర్థిక విధానాలను అమలు చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై దేశద్రోహం ముద్రలు వేసి తప్పుడు కేసులు పెట్టి జైలకు పంపుతున్నారని ఈ నేపథ్యంలో దేశానికి కమ్యూనిస్టుల ఆవశ్యకత మరింత పెరిగిందని అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ తులసి పార్టీ మహిళా సంఘం కార్యకలాపాలతో పాటు బహుముఖ కార్యక్రమాలు వార్డు పరిధిలో నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిందని అన్నారు. సిపిఎం అఖిలభారత మహాసభలు ఏప్రిల్ నెలలో జరగనున్నాయని, ఈ మహాసభల్లో రానున్న కాలంలో పార్టీ తీసుకోవాల్సిన రాజకీయ నిర్మాణ ఎత్తుగడలపై పార్టీ కార్యకర్తలు తగు సూచనలు చేయాలని అన్నారు. ఇంకా పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, జి ఎస్ శంకర్రావు, ఎంబి నర్సారెడ్డి, ఐద్వా జిల్లా నాయకులు ఎన్ .లీలావతి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సీనియర్ నాయకులు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ పట్టణ నాయకులు ఎం వి ఎస్ నారాయణ జీవనజ్యోతి కోరాడ శ్రీనివాస్ అజయ్ కుమార్ భూపేందర్ ఐద్వా నాయకులు పూర్ణ, ఏజే గౌతమి, నాగలక్ష్మి , రాధా, సరస్వతి,తదితరులు పాల్గొన్నారు..

## భూతం వెంకటేశ్వర్లుకి నివాళులు అర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ18 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం ముద్దనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భూతం కృష్ణార్జున రావ్ తండ్రి భూతం వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. మంగళవారం కృష్ణార్జున ంవు ను పరామర్శించి ఓదార్చారు. ంకటేశ్వర్లు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో



తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, బుచ్చిబాబు, జమాల్, ముద్దునూరు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## పెనుబల్లి నూతన మండల కమిటీ ని నియమించిన తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం డి సుదర్శన్





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వియం బంజర గ్రామంలో

టిసిసి సమావేశం ఘనంగా జోషి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సమావేశం కి తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం డి సుదర్శన్ జరైన ఈ సందర్భంగా వాక్యమును బోధించి నూతన కమిటీని నియమించారు. రాష్ట్ర కన్వీనర్ ఎం నిరీక్షణ రావు కల్లూరు డివిజన్ మహిళా అధ్యక్షురాలు కరుణమ్మ తల్లాడ అధ్యక్షులు బాబురావు ఏంసూరు మండల అధ్యక్షులు ఇశ్రాయిల్ ఏంసూరు మండల సెక్రెటరీ నెహెమ్యా తదితరు సేవకులు సేవకురాండ్లు పాల్ పంపులు పొందిన్నారు

## అష్టలక్ష్మి పీఠం పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎటపాక మండల అధికారులు

**గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 18 /అక్షరం న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ అష్టలక్ష్మి యాగం పోస్టర్ ను ఎటపాక మండల తాసిల్దార్ కారం సుబ్బారావు, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు, చేతుల మీదగా శ్రీ అష్టలక్ష్మి యాగం పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ, మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం నిర్వహించే ఈ బృహత్తరమైనటువంటి కార్యక్రమంలో పాల్గొని అష్టలక్ష్మి అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని మండల అధికారులకు ఇన్విటేషన్ను అందించి వారి చేతుల మీదగా పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. అంతేకాకుండా ఆడవాళ్ళ కోసం సుమంగళి యాగం, కుంకుమార్చన, పిల్లల కోసం, హయగ్రీవ యాగం, మరియు వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ ఆచార్యులు స్వామీజీ, మరియు గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి నక్కా భాస్కరరావు , ( రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ ) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఆధునిక పద్ధతులు పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మార్కెట్ నుంచి నేరుగా రైతుల వద్ద నుంచి
- డ్రాగన్ ఫ్రూట్ కొనుగోలు చేసేలా కార్యాచరణ..
- మట్టి పరీక్షలను సామర్థ్యం మేరకు నిర్వహించాలి..
- రైతులకు సోలార్ ప్యానల్ పంపు సెట్ల ఏర్పాటుకు చర్యలు..
- ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి..
- ఉపాధి హామీ ద్వారా రైతుల పొలాల్లో నీటి గుంటలు ఏర్పాటు..
- సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో రైతులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ సింగరేణి, ఫిబ్రవరి18 (అక్షరంన్యూస్)

ఆధునిక పద్ధతులను పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై మాట్లాడారు. చీమలపాడు గ్రామంలో వెంకటేశ్వర్లు రైతుకు చెందిన పామాయిల్ పంటను, శ్రీనివాసరావుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్ పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట, ఆయిల్ పామ్ సాగు, విద్యుత్, ఇతర సమస్యలపై పంట పొలం వద్ద చెట్టు నీడన క్రింద కూర్చొని జిల్లా కలెక్టర్ రైతులతో



ముచ్చటించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి సాగునీటి వసతి ఎంత వరకు ఉంది, పంటల దిగుబడి, రైతులకు గిట్టుబాటు అవుతుందా వంటి పలు అంశాలను ఆరా తీసి పలు సూచనలు చేశారు. అటవీ ప్రాంతమైనందున విద్యుత్ కనెక్షన్లు పొలాలకు అధికంగా లేవని, సబ్సిడీతో పొలాల వద్ద మోటార్లకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపడతామని అన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన ప్రతి రైతుకు సోలార్ ప్యానల్స్ దశల వారీగా ఏర్పాటు చేస్తామని అన్నారు.

ఆయిల్ పామ్ పంట సాగు వల్ల చాలా లాభాలు ఉంటాయని, అంతర్ పంటల ద్వారా మొదటి 3 సంవత్సరాలు ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ పంట దిగుబడి ప్రారంభమైన తర్వాత సంవత్సరానికి లక్షకు తగ్గకుండా రైతులు ఆదాయం సంపాదిస్తారని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంటకు కోతుల సమస్య ఉందని, సోలార్ ఫెన్సింగ్ వేయడం ద్వారా సమస్య పరిష్కారమయ్యే అవకాశాలు ఉంటాయని కలెక్టర్ రైతులకు సూచించారు.

డ్రాగన్ ఫ్రూట్ పంట ఎక్కడ అమ్ముతున్నారో తెలుసుకున్న కలెక్టర్, రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసేలా కార్యాచరణ చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. మోర్, డి మార్ట్ వంటి షాపులతో మాట్లాడి పెద్దగా పంట పండే గ్రామాలకు నేరుగా వచ్చి కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఒకసారి వేస్తే 20 సంవత్సరాల వరకు పంట వస్తుందని, నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసేలా చేస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ దిశగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ అన్నారు. ప్రజలకు కూడా డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు పంపిణీకి చర్యలు చేపట్టాలని అన్నారు. డ్రాగన్ పంటల వద్ద సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రైతు పొలాల సాయిల్ టెస్టింగ్ పకడ్బందీగా చేయాలని అన్నారు. వేసవి కాలంలో మట్టి పరీక్షలు చేయాలని, రాబోయే నెల నుంచి సామర్థ్యం ప్రకారం మట్టి నమూనా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అటవీ రక్షణ చట్టాల కారణంగా విద్యుత్తు లైన్లు ఏర్పాటు కష్టతరం అవుతుందని అన్నారు. రైతులకు అవసరమైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకముందే ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో రోడ్డు సమస్య ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, అటవీ నిబంధనలకు లోబడి గ్రామాలలో అవసరమైన మట్టి రోడ్ల ఏర్పాటుకు ఉపాధి హామీ క్రింద చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

అనర్హులకు ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు అందితే వివరాలు అందిస్తే విచారించి చర్యలు చేపడతామని, అదే విధంగా అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేయడం జరుగుతుందని, మొన్న పెట్టిన జాబితా తొలి జాబితా మాత్రమేనని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు.

ఉపాధి హామీ క్రింద రైతులకు నీటిగుంటలు ఏర్పాటుకు అవకాశం ఉందని, అవసరం, ఆసక్తి గల రైతులు ముందుకు వస్తే వారి పొలాలలో ఉపాధి హామీ నిధులు వినియోగించి నీటి గుంటలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ అన్నారు. గ్రామ సభలలో తీర్మానం చేస్తే పనులు ప్రారంభమవుతాయని అన్నారు.

చెరువు నీళ్లు వినియోగించేలా చెక్ డ్యాం నిర్మాణ అవకాశాలు పరిశీలిస్తామని అన్నారు. సన్న రకం వడ్లకు సంబంధించి బోనస్ నివేదికలు ప్రభుత్వానికి అందాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. రైతు రుణమాఫీ సాంకేతిక సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులందరికీ అందేలా చర్యలు చేపడతామని అన్నారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, సింగరేణి మండల తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, ఉద్యానవన శాఖ అధికారి వేణు, పంచాయతీ సెక్రటరీ కె. రామకృష్ణ, ఆర్ ఐ, ఏ.పి ఓ., సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

# డిమాండ్ కు అనుగుణంగా నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- ప్రతి బుధవారం పాఠశాల, హాస్టల్ లలోభోజనం నాణ్యత తనిఖీ, కిచెన్ గార్డెన్, వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటును ప్రశంసించిన సీ.ఎస్.
- ప్రతి నీటి చుక్కను వినియోగించుకొని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి.
- వేసవిలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు..
- త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లో భోజన నాణ్యత తనిఖీ, పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు, వాటర్ ఫిల్టర్ ల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రశంసించారు.

మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై సమీక్షించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలి లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు.

త్రాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై లిరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ,లి గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. పీక్ డిమాండ్ వచ్చినా సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడా ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ అన్నారు. సబ్ స్టేషన్ ల వారీగా అదనపు విద్యుత్ పంపిణీకి తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగునీటి పథకం, ఇతర త్రాగునీటి పథకాలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి.ఎస్. అన్నారు.

రైతు భరోసాపైలి మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలు చేయడం జరుగుతున్నదని, ప్రజాపాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమిగా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, వాటిని సరిచేసే అవకాశం పోర్టల్ లో అందించామని అన్నారు.

రైతు భరోసాపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు.

అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు.

సాగునీటి సరఫరాపైలి సీఎస్ మాట్లాడుతూ, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగునీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగునీరు అందే జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని అందించి పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు.

వేసవి కాలంలో లిత్రాగునీటి సరఫరాపైలి సిఎస్ సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా పథకాలు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.

రేషన్ కార్డు వెరిఫికేషన్ పై లిసీఎస్ సమీక్షిస్తూ,లి ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలన చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు.

ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలలో కొత్త కార్డులను జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు.

జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలల్లో, సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాలపై నివేదిక అందించాలని సి.ఎస్. తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. ఖమ్మం నగరంలో వరదల కారణంగా దెబ్బతిన్న పనులను సైతం పూర్తి చేసామని అన్నారు. ఖమ్మం జిల్లాకు త్రాగునీటి ఇబ్బందులు లేవని అన్నారు.

ఖమ్మం జిల్లాలో ప్రతి బుధవారం జిల్లా అధికారులచే ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను తనిఖీ చేయడం ద్వారా ఆహార నాణ్యత మెరుగైందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందించే బియ్యం, కూరగాయలు నాణ్యత రెగ్యులర్ గా మానిటర్ చేయడం ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందుతుందని అన్నారు.

50 పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేసి కూరగాయలను పెంచుతున్నామని, ప్రతి తరగతి విద్యార్థులకు కొన్ని మొక్కల పెంపకం బాధ్యత అప్పగించడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతనగృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ ఫిబ్రవరి 18/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండలంలోని సో మిర్యాగడి తండాగ్రామానికి చెందిన పిఎసి సి డైరెక్టర్ లక్ష్మణ్ నాయక్ నూతన గృహప్ర వేశం మంగళవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షుడుకురుమ సాయి బాబాహాజరై శుభాకాంక్షలుతెలిపారుఆయ నతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్య క్షుడు గణేష్ నాయక్ శ్రీనివాస్ నాయక్ సం గ్రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత స్థాయికి ఎదగాలి

**జిల్లా విద్యాశాఖాధికారి ఎం రమేష్**




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 18: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటినిసాధించడానికి కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్లో మంగళవారం రాత్రి20వ వార్షికోత్సవం ఘనంగానిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నజిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అసక్తిగా అభ్యసిస్తే అత్యున్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆలరించాయి. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు కార్యక్రమంలో జనరల్ కౌన్సిలర్ నిర్మలజ్యోతి గోలమారి, జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నరేష్, ఎంఈఓ రఘునందన్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాజ్యోతి. హెచ్ఎం మరియసుజాత, డాక్టర్ ఇన్నమ్మ, థామస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి పరీక్షలు

**జరుపుతున్న ప్రత్యేక వైద్య శిభిరాన్ని సందర్శించిన.. ..జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి కళావతి బాయి**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో జరుగుచున్న విద్యార్థులకు కంటి పరీక్షలు జరుపుతున్న ప్రత్యేక వైద్య శిభిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి కళావతి బాయి సందర్శించి కంటి పరీక్షల తీరును పరిశీలించి వైద్యులతో చర్చించారు. జిల్లాలో ఆర్ బి ఎస్ కె టీమ్ లో అప్తాలమిక్ ఆఫీసర్లు రెండు విడతలుగా అన్ని స్కూల్ లో విద్యార్థులకు స్క్రీనింగ్ చేసి దాదాపు 3500 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారికి కంటి వైద్యులచే స్క్రీనింగ్ జరిపి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణి చేస్తామని ఆమె చెప్పారు. ఆపరేషన్ అవసరం అనుకుంటే హైదరాబాద్ పంపి వారికి తగిన చికిత్సలు అందిస్తామని చెప్పారు. పిల్లలకు పగడబందీగా వైద్యులు కంటి పరీక్షలు జరిపి వారి కంటి సమస్యలను గుర్తించాలని, తద్వారా వారికి కంటి సమస్యలు చేసి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ చందునాయక్, డెమో సాంబశివరెడ్డి, కంటి వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు జ

# కుంభమేళలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి



ం ంగా ెండ్ి / రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 18 /అక్షరం న్యూస్:

ఉత్తరప్రదేశ్ లోని పరమ పవిత్రమైన గంగా, యమున, సరస్వతీ నదుల సంగమం ప్రయోగరాజ్ మహా కుంభమేళలో నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవిత్ర స్నానాలను ఆచరించి భగవంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ.. కుంభ మేళలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

# చిత్రోదయం

## భాగ్యశ్రీకి వరుస ఆఫర్లు



ఔరా అనిపించే ఔరంగబాద్ అందం భాగ్యశ్రీ బోర్సే బంపర్ ఆఫర్ కొట్టేసింది. తమిళ అగ్ర కథానాయకుడు సూర్య సరసన నటించే ఛాన్స్ ఈ ముద్దుగుమ్మని వరించినట్టు చెన్నై మీడియాలో బలంగా వార్తలొస్తున్నాయి. సూర్య కథానాయకుడిగా తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటైర్టైన్మెంట్స్ సంస్థ ఓ చిత్రాన్ని నిర్మించనుంది. జీవీ ప్రకాష్‌కుమార్ సంగీత దర్శకుడు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా ఖాయం అయ్యిందట. మే నెలలో షూటింగ్ మొదలు కానున్నట్టు సమాచారం. తొలి సినిమా 'మిస్టర్ బచ్చన్' ఫలితం ఎలా ఉన్నా.. భాగ్యశ్రీబోర్సే మాత్రం అందంతో మార్కులు కొట్టేసి యూత్‌ని కట్టిపడేసింది. అందుకే ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న 'కాంత' సినిమాలో హీరోయిన్‌గా చేస్తున్నది భాగ్యశ్రీబోర్సే. రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్ఘీస్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. రామ్ పోతినేని హీరోగా 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేం మహేశ్‌బాబు తెరకెక్కిస్తున్న చిత్రంలోనూ భాగ్యశ్రీనే కథానాయిక. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న 'కింగ్‌డమ్'లోనూ భాగ్యశ్రీనే హీరోయిన్. ఈ లైనప్‌ని బట్టి చూస్తుంటే.. ఈ ముద్దుగుమ్మకు మహర్దశ మొదలైందనిపిస్తుంది.

## అల్లుఅర్జున్‌తో రోమాన్స్ చేయనున్న జాన్వీకపూర్



ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ నటించిన పుష్ప-2 మూవీ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. పుష్ప తర్వాత బన్నీ ఏం సినిమా చేయబోతున్నాడనే చర్చ సాగుతున్నది. సమాచారం మేరకు అల్లు అర్జున్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఓ సినిమా చేయనున్నాడనే వార్త తెగ వైరల్‌గా మారింది. అయితే, ఈ ప్రాజెక్టు కాస్త ఆలస్యమయ్యే అవకాశం ఉందని.. ఈ మూవీని పక్కన పెట్టి బన్నీ తమిళ ప్రముఖ దర్శకుడు అట్లీతో సినిమా చేయనున్నాడని ప్రచారం జరుగుతున్నది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ, అలనాటి అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్‌ను హీరోయిన్‌గా తీసుకోనున్నట్లు తెలుస్తున్నది. చాలారోజులుగా బన్నీతో అట్లీ సినిమా చేయాలనుకుంటున్నాడు. ఇద్దరి కాంబోలో హై యాక్షన్ సినిమా తెరకెక్కించనున్నట్లు టాక్ నడుస్తున్నది. త్వరలోనే వివరాలను ప్రకటించనున్నారు. ఇక అల్లు అర్జున్‌తో జాన్వీ కపూర్ రొమాన్స్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయంపై ఇప్పటి వరకు ఎవరూ అధికారిక ప్రకటన చేయలేదు. జాన్వీ కపూర్ తెలుగులో జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది.


## విద్యుత్ ట్రాన్సాఫార్మర్ మరమ్మతులు చేయించిన బ్యాగరి విష్ణువర్ధన్




రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 18 /అక్షరం న్యూస్: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి రెండవ వార్డులో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్ చొరవ తీసుకున్నారు. అందులో భాగంగా ఆయన ఏఈని మర్యాదపూర్వకంగా కలిసి స్థానికంగా ఎదురవుతున్న ట్రాన్స్ఫార్మర్ సమస్యను వివరించారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అందులో భాగంగా బ్యాగరి విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విద్యుత్, మంచినీరు, రోడ్లు, విధి దీపాలు, డ్రైనేజీ వంటి సమస్యలతో పాటు ఇతర సమస్యలను సైతం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బక్కని సాయికుమార్, బ్యాగరి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరన్‌కు 'డ్రాగన్' బర్త్‌డే గిఫ్ట్ అయ్యేనా..?

మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో 2015లో చిత్రసీమలోకి అడుగుపెట్టిన అనుపమా పరమేశ్వరన్ ఈ దశాబ్ద కాలంలో దక్షిణాది భాషా చిత్రాలన్నింటిలోనూ నటించి నటిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. మలయాళ సినిమాల్లో తొలిసారి నటించినా... ఆ తర్వాత సంవత్సరమే 'అ...ఆ'తో తెలుగు రంగంలోకి అడుగపెట్టింది. అంతేకాదు... మలయాళంలో 'ప్రేమమ్'లో చేసిన పాత్రనే తెలుగు రీమేక్ లోనూ చేసింది. 'అగరొత్తుల కురులే వలగ విసిరేసి' కుర్రకారు గుండెల్లో సెగలు రేపింది. అదే యేడాది 'కోడి' మూవీతో కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. దిల్ రాజ్ బ్యానర్ లో రూపుదిద్దుకున్న 'శతమానం భవతి' చిత్రం అనుపమా పరమేశ్వరన్ కు మంచి విజయాన్నే కాదు చక్కని పేరూ తెచ్చిపెట్టింది. ఈ సినిమా జాతీయ స్థాయిలో ఉత్తమ వినోదాత్మక చిత్రం అవార్డుతో పాటు రాష్ట్ర స్థాయిలో ఐదు నందీ అవార్డులనూ గెలుచుకుంది. ఆ తర్వాత అనుపమా తెలుగులో చేసిన చిత్రాలేవీ పెద్దంత కమర్షియల్ సక్సెస్ సాధించలేదు. కానీ తమిళ రీమేక్ వచ్చిన 'రాక్షసుడు' ఫర్వాలేదనిపించింది. ఇక మూడేళ్ళ క్రితం వచ్చిన 'రౌడీ బాయ్స్' నుండి అనుపమా కాస్తంత గ్లామర్ ట్రీట్ ఇవ్వడం మొదలెట్టింది. అప్పటి వరకూ పక్కింటి అమ్మాయిలా కనిపించిన అనుపమా కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. 'కార్తికేయ -2'లో పద్ధతి గల పాత్ర చేసినా... 'టిల్లు స్క్వేర్'లో లిప్ లాక్స్ తో సందడి చేసేసింది. గ్లామర్ పాత్రలకు అనుపమా న్యాయం చేస్తుందని ఆ సినిమా నిరూపించింది. పద్ధతిగల పాత్రల మీదుగా అందాల ఆరబోతకు జండా ఊపేసిన అనుపమా పరమేశ్వరన్ 'బట్లర్ ఫ్లై' వంటి లేడీ ఓరియంటెడ్ థ్రిల్లర్ మూవీలోనూ నటించింది. అలానే థాట్ ప్రొవోకింగ్ షార్ట్ ఫిల్మ్ సైతం చేసింది. ఇప్పుడు కూడా తెలుగులో 'పరదా' సినిమాలో అర్థవంతమైన పాత్రను పోషించింది. ఇవే కాకుండా 'బైసన్', లాక్ డౌన్, పెట్ డిటెక్టివ్, మరీచిక' వంటి సినిమాలలో అనుపమా నటిస్తోంది. ఫిబ్రవరి 21న రాబోతున్న 'డ్రాగన్'లో అనుపమా పరమేశ్వరన్... ప్రదీప్ రంగనాథన్ సరసన నటించింది. ఇది కూడా యూత్ ఫుల్ ఎంటర్ టైనరే! 'లవ్ టుడే'తో ఇప్పటికే యూత్ ను అట్రాక్స్ చేసిన ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ మూవీ 'డ్రాగన్' కూడా హిట్ అయితే... అది అనుపమకు అభిమానులు ఇచ్చిన బర్త్ డే గిఫ్ట్ అనుకోవచ్చు.





## కమల్‌ను ఆదుకున్న ఇళయరాజా

ఇసై జ్ఞాని ఇళయరాజా బహుముఖ ప్రజ్ఞాశాలి. కమల్ హాసన్ సొంత అన్నలాగా భావిస్తారు. కమల్ హాసన్ స్టార్ గా ఎదిగే క్రమంలో ఘనవిజయం సాధించిన అనేక చిత్రాలు ఇళయరాజా స్వరకల్పనలో వెలుగు చూశాయి. కమల్ హాసన్ తమ 'రాజ్ కమల్' బ్యానర్ పై రూపొందించిన పలు చిత్రాలకు ఇళయరాజా స్వరాలతోనే సాగారు. కమల్ నిర్మాతగా రూపొందిన తొలి చిత్రం 'రాజాపారవై'కి, ఆ సినిమా తెలుగు వర్షన్ 'అమవాస్య చంద్రుడు' కు కూడా ఇళయరాజానే స్వరకల్పన చేశారు. ఆ తరువాత కమల్ నిర్మించిన చిత్రాలలో 'సతి లీలావతి' వరకు ఇళయరాజానే బాణీలు కట్టారు. 'ద్రోహి' సినిమాలకు కమల్ వేరే మ్యూజిక్ డైరెక్టర్స్ తో సాగారు. అలాగే తన దర్శకత్వంలో నిర్మించి, నటించిన 'హే రామ్' చిత్రానికి తొలుత ప్రఖ్యాత వయొలినిస్ట్ ఎల్.సుబ్రహ్మణ్యంతో మ్యూజిక్ కంపోజ్ చేయించారు కమల్. మరి టైటిల్స్ లో ఇళయరాజా పేరు కనిపిస్తుంది కదా! అదెలా అంటే అక్కడే ఉంది అసలు కథ. కమల్ హాసన్ సూచనల మేరకు ఎల్.సుబ్రహ్మణ్యం 'హే రామ్'కు బాణీలు కట్టారు. సుబ్రహ్మణ్యం స్వరాలతోనే సాగిన పాటలను కూడా చిత్రీకరించారు. అయితే ఫైనల్ సౌండ్ మిక్సింగ్ కు వచ్చే సరికి సుబ్రహ్మణ్యం పేచి పెట్టారు. తనకు కోటి రూపాయలు ఇస్తేనే చేస్తానని అన్నారు. సినిమా పూర్తయ్యే సమయానికి అంత సొమ్మును ఒక్క సంగీత దర్శకునికే చెల్లించే పరిస్థితి కమల్ వద్ద లేదు. దాంతో తాను అన్నగా అభిమానించే ఇళయరాజా వద్దకు వెళ్ళారు కమల్. సుబ్రహ్మణ్యం బాణీలతో రూపొందిన పాటల చిత్రీకరణ కూడా పూర్తయిందని, వాటిని తొలగించి, ఇళయరాజా ట్యూన్స్‌తో రూపొందే పాటలను మళ్ళీ షూట్ చేస్తానని కమల్ అన్నారు. అయితే మళ్ళీ అది కమల్‌కు ఖర్చుతో కూడుకున్న పని అవుతుంది కదా అని ఇళయరాజా ఓ ఆలోచన చేశారు. తెరకెక్కించిన ఆ పాటలను తొలగించకుండానే, సుబ్రహ్మణ్యం మ్యూజిక్ ఉపయోగించకుండా తన స్వరాలతో పాటలు కంపోజ్ చేస్తానని ఇళయరాజా తెలిపారు. అలా కమల్‌కు ఖర్చు పెరగకుండా ఇళయరాజా ఆదుకున్నారు.



## ఫౌజీలో యువరాణిగా అలియాభట్

అగ్ర కథానాయకుడు ప్రభాస్, హను రాఘవపూడి కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఫౌజీ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా ఇమాన్ ఎస్మాయిల్ నటిస్తుంది. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్లు సమాచారం. అందుకే ఈ మూవీ టైటిల్ 'ఫౌజీ' అయితే బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో రానుండగా బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో కీలకమైన బ్రిటిష్ యువరాణి పాత్రలో బాలీవుడ్ నటి ఆలియా భట్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. యువరాణి పాత్ర ఈ సినిమాలో కీలకం కావడంతో.. ఆలియా భట్‌ని తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ నటిస్తున్నాడు.



# క్రీడోదయం

# ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధం



- నేటినుండి ప్రతిష్టాత్మక టోర్నీ షురూ
- పాకిస్థాన్ వేదికగా ప్రారంభం కానున్న మెగా టోర్నీ
- నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తూ ప్రాక్టీస్ చేస్తోన్న ఇండియా
- రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు ఆఖరు ఐసీసీ టోర్నీ!!
- గంభీర్ కు కీలకం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ

ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. పాకిస్థాన్ వేదికగా ఈ మెగా టోర్నీ జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే క్రికెట్‌ను మరింత ఆసక్తికరంగా మార్చనుంది. పాకిస్తాన్ ఈ మెగా టోర్నమెంట్‌ను నిర్వహిస్తుండగా, భారతదేశం తన మ్యాచ్‌లను యుఎఇలో ఆడనుంది. ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విడిపోయి సెమీ-ఫైనల్ బెర్త్ కోసం పోటీపడతాయి. టై బ్రేకింగ్ నిబంధనలతో పాటు, ఆసక్తికరమైన మ్యాచ్‌ల కారణంగా ఈ టోర్నమెంట్ క్రికెట్ అభిమానులకు గొప్ప అనుభూతిని అందించనుంది. 017 తర్వాత తిరిగి 2025లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ కోసం క్రికెట్ ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ వన్డే ఫార్మాట్ టోర్నమెంట్‌లో ఎనిమిది అత్యుత్తమ జట్లు పోటీపడనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్స్ పాకిస్తాన్ ఈసారి ఈ మెగా ఈవెంట్‌ను ఆతిథ్యం ఇస్తోంది. ఈ టోర్నమెంట్ 2025 ఫిబ్రవరి 19న కరాచీలో పాకిస్తాన్ %జం% న్యూజిలాండ్ మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. భారత జట్టు తన మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో దుబాయ్‌లో ఆడనుంది. భారతదేశం తన అన్ని మ్యాచ్‌లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లో ఆడుతుండటం విశేషం. మరోవైపు ఇటీవల కాలంలో ఏ టోర్నీకి లేనన్ని వివాదలు ఈ టోర్నీని చుట్టుముట్టాయి. ముఖ్యంగా భారత జట్టు పాక్ లో పర్యటించడంపై పీఠముడి బిగుసుకుంది. ఎట్టకేలకు ఐసీసీ జోక్యం చేసుకుని, హైబ్రీడ్ మోడల్లో ఈ టోర్నీని నిర్వహిస్తోంది. అంటే భారత్ ఆడే మ్యాచ్ లు మాత్రం దుబాయ్ లో మిగతా జట్ల మ్యాచ్ లు పాక్ లోనే జరుగుతాయి. ఇక ఈ ఫార్మాట్ విజయవంతమైతే మరికొంతకాలం వన్డే క్రికెట్ మనుగడ సాగిస్తోంది. ఇప్పటికే చిన్న చితకా జట్లు తప్ప పెద్ద జట్లు వన్డేలను ఎక్కువగా ఆడటం లేదు. గతేడాది భారత్ కేవలం 3 వన్డేలు మాత్రమే ఆడటం గమనార్హం. కాసులు కురిపించే పొట్టి క్రికెట్ తోపాటు క్రేజ్ ఏమాత్రం తగ్గని టెస్టుల నిర్వహణకే బీసీసీఐ, క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డులు మొగ్గు చూపుతున్నాయి. ఐదేసి మ్యాచ్ ల చొప్పున టీ20లు, టెస్టు సిరీస్ లను నిర్వహిస్తున్న ఈ బోర్డులు.. వన్డేలను మాత్రం తూతూమంత్రంగా మూడు మ్యాచ్ లతో సిరీస్ లను నిర్వహిస్తున్నాయి. మెగాటోర్నీ విఫలమైతే వన్డేలను కూడా రెగ్యులర్ గా చూసే అవకాశముంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అభిమానులు వన్డేల పట్ల అంత ఆసక్తితో లేరు. ఈ మెగాటోర్నీ ద్వారా ఏదైనా అద్భుతాలు జరుగుతాయో చూడాలి. కాగా టీమిండియా మ్యాచులు దుబాయ్ లో జరగనున్నాయి. ఈ ట్రోఫీని ఎలాగైనా నెగ్గాలని పట్టుదలతో దుబాయ్ లో అడుగుపెట్టిన భారత జట్టు సాధన ప్రారంభించేసింది. గత రెండు రోజుల నుంచి నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తూ ప్రాక్టీస్ చేస్తోంది. అయితే కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, మహ్మద్ షమి, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, శ్రేయస్ అయ్యర్ వంటి స్టార్ ప్లేయర్స్ ఈ ఛాంపియన్స్ ట్రోఫీ బరిలో దిగనున్నారు. కానీ గత కొంత కాలంగా వీరంతా నిలకడగా రాణించలేకపోతున్నారు. రీసెంట్ గానే ఇంగ్లాండ్ పై వన్డే సిరీస్ తో పాటు రంజీ ట్రోఫీతో కాస్త ఫామ్ లోకి వచ్చారు. ఈ క్రమంలోనే ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టులోని ప్రతీ ఆటగాడు సాధనలో తీవ్రంగా చెమటోడ్చుతున్నారు. వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ కేఎల్ రాహుల్ భారీ షాట్లు బాదడంపై ఫోకస్ పెట్టాడు. ప్రతీ బంతినీ సిక్స్ బాదేందుకు ప్రయత్నించాడు. 5 లేదా 6వ స్థానంలో అతడు బరిలోకి దిగే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు పేసర్ మహ్మద్ షమి, అర్ష్‌దీప్ సింగ్ బంతులు సంధించారు. ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య ఆడారు. శ్రేయస్ పవర్ హిట్టింగ్‌పై బాగా ఫోకస్ పెట్టాడు. ఆదివారం ప్రాక్టీస్ సెషన్ లో హార్దిక్ పాండ్య బాదిన బంతి తగిలి గాయపడిన పంత్.. సోమవారం నెట్ సెషన్ లో అసౌకర్యంగా కనిపించాడు. వికెట్‌కీపింగ్, ఫీల్డింగ్ ప్రాక్టీస్ చేయలేదు. బ్యాటింగ్ కూడా అంతగా చేయలేకపోయాడు.



మరోవైపు రోకోగా పేరు గాంచిన భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు ఇదే ఆఖరు ఐసీసీ టోర్నీగా నిలవనుంది. ఇప్పటికే వీళ్ల ఫామ్, ఆటతీరు అంతంతమాత్రంగా ఉండటంతో మరో ఐసీసీ టోర్నీలో బరిలోకి దిగే అవకాశం లేదని తెలుస్తోంది. వచ్చే ఏడాది 2026 టీ20 ప్రపంచకప్ ఉన్నా, ఆ ఫార్మాట్ కు వీరిద్దరూ ఇప్పటికే గుడ్ బై చెప్పారు. ఇక వన్డే ప్రపంచకప్ 2027లో ఉన్నా, అప్పటివరకు ఫామ్ కాపాడుకుని, ఇదే ఉత్సాహంతో వీరిద్దరూ బరిలోకి దిగేది డౌటే. అప్పటికి రోహిత్ 40వ పడిలోకి చేరుకోగా, కోహ్లీ 39వ పడిలోకి ప్రవేశిస్తాడు. దీంతో ఈ టోర్నీలో సత్తా చాటి, మరో ఐసీసీ టోర్నీని ముద్దాడాలని ఈ ద్వయం భావిస్తోంది. ఒకవేళ ఈ టోర్నీని భారత్ నెగ్గితే, వీరిద్దరి నుంచి ఆశ్చర్యకరమైన నిర్ణయాలు (రిటైర్మెంట్)లాంటివి కూడా రావచ్చు. గతేగాది న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్ల చేతిలో చావుదెబ్బ తిన్న భారత్.. ఈ ఏడాది ఇంగ్లాండ్ పై లిమిటెడ్ ఓవర్ల క్రికెట్ సిరీస్ ల్లో సత్తా చాటింది. ప్రస్తుతానికి గంభీర్ పరిస్థితి బాగానే ఉన్నా, మెగాటోర్నీలో టీమ్ విఫలమైతే మాత్రం అతని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. గతేడాది ప్రదర్శనపై ఇప్పటికే గంభీర్ పై వ్యతిరేకత రాగా, ఈ మెగాటోర్నీలో స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శించడం తప్పనిసరి. లేకపోతే అతనిపై వేటు తప్పకపోవచ్చు. ఈ టోర్నీలో జట్ల విషయానికొస్తే, బలహీన జట్టుతో ఆస్ట్రేలియా బరిలోకి దిగుతోంది. ఐసీసీ టోర్నీ అంటే రెచ్చిపోయే ఈ జట్టును ఏమాత్రం తక్కువ అంచనా వేయకూడదు. గత కొంతకాలంగా ఆటతీరుతో విమర్శల పాలవుతున్న ఇంగ్లాండ్.. వన్డేల్లో ప్రమాదకరమైన జట్టు. హిట్టర్లతో నిండిన ఈ జట్టు తమదైన రోజున ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తుంది. సౌతాఫ్రికా బలంగానే ఉన్నా, బ్యాడ్ లక్కును జేబులో పెట్టుకుని తిరుగుతుంది. ఈ సారైన ఐసీసీ టోర్నీని దక్కించుకోవాలని భావిస్తోంది. ఆఫ్ఘానిస్థాన్ మ్యాగ్జిమం నాకౌట్ వరకు చేరవచ్చు. ఆతిథ్య పాక్.. బలహీనంగానే కనిపిస్తున్నా.. సొంతగడ్డ అనుకూలత కలిసి రావచ్చు. అస్థిరమైన ఆటతీరుకు కేరాఫ్ అడ్రస్ అయిన పాక్.. ఎప్పుడెలా ఆడుతుందో చెప్పడం కష్టం. న్యూజిలాండ్ ఇటీవల మంచి ఆటతీరును కనబరుస్తున్న ఫైనల్లో తడబడే అలావాటుంది. ఈ బలహీనతకు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఆఫ్ఘాన్ లాగే ఆటలో అరటిపండులా ఈ జట్టును పేర్కొనవచ్చు. మ్యాగ్జిమం నాకౌట్ కు చేరే అవకాశముంది, కానీ కష్టమే. ఇక టైటిల్ ను దక్కించుకోడానికి అన్ని రకాలుగా భారత్ కు అవకాశాలున్నాయి. పటిష్టమైన బ్యాటింగ్, బౌలింగ్ లైనప్, జట్టు నిండా ఆల్ రౌండర్లు, ఒకే వేదిక పై టోర్నీ అంతా ఆడటం, జట్టంతా సూపర్ ఫామ్ లో ఉండటం సానుకూలాంశాలు. అయితే స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శిస్తే టోర్నీని ఈజీగా కైవసం చేసుకుంటుంది. ఈనెల 19 నుంచి పాక్-కివీస్ మ్యాచ్ తో టోర్నీ ప్రారంభమవుతుండగా, 20న బంగ్లాదేశ్, 23న పాక్, మార్చి 2న న్యూజిలాండ్ తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది.

## వట్టినాగులపల్లిలో విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలి మైలారం ప్రదీప్ కుమార్



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 18 /అక్షరం న్యూస్: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో గత పది సంవత్సరాలుగా విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్ అన్నారు. విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఇబ్రహీం డిఈ, ఏడీఈలకు ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వింత పత్రాలను అందజేశారు. అనంతరం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. స్థానికంగా విద్యుత్ మీటర్లు లేక ఏళ్ల తరబడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ మేరకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని వినతులు అందజేసినా అధికారులు స్పందించలేదని వివరించారు. ఇప్పటికైనా అధికారులు చాలా చూపి పరిష్కారానికి సహకరించాలని కోరారు. 10 సంవత్సరాల నుంచి విద్యుత్తు మీటర్లు లేవని ప్రజలు గోడు వెళ్ళబోసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలారం ప్రేమ్ కుమార్, బి రాము, డి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మంచుమనోజ్ అరెస్టు..?

మంచువారి ఇంట వివాదం కొనసాగుతూనే ఉంది. హీరో మంచు మనోజ్‌ను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. తిరుపతిలోని ఇంట్లో ఉన్న మనోజ్‌ను అదుపులోకి తీసుకుని భాకరాపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కుటుంబ వివాదంలోమోహన్ బాబు చేసిన ఫిర్యాదు ఆధారంగానే అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం. కాగా, భాకారాపేట సమీపంలోని ఉర్జా రిసార్ట్‌లో మనోజ్ బస చేస్తున్నారు. సోమవారం రాత్రి 12 గంటల తర్వాత పెట్రోలింగ్‌లో భాగంగా మనోజ్ వద్దకు వెళ్లిన పోలీసులు.. ఆయన్ను పలు ప్రశ్నలు అడిగారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. ఇక్కడ సెలబ్రిటీలకు అంత సురక్షితం కాదని సూచించారు. అయితే పోలీసుల డ్రామా అంటూ వారి తీరును తప్పుపట్టిన మనోజ్.. నేను ఇక్కడ విశ్రాంతి తీసుకుంటే మీకేంటి ఇబ్బంది అంటూ నిలదీశారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తున్నది.

## భారత క్రికెటర్లకు శుభవార్త

### కుటుంబ సభ్యులను కలిసేందుకు గ్రీన్ సిగ్నల్

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దుబాయి పర్యటనలో ఉన్న భారత క్రికెటర్లకు శుభవార్త. ఈ టూర్లో తమ భార్యలు, కుటుంబ సభ్యులను అనుమతించేందుకు వెసులుబాటు కలిపించినట్లు సమాచారం. తాజా కథనాల ప్రకారం ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆటగాళ్లకు తమ కుటుంబ సభ్యులను కలుసుకునేందుకు ఒక అవకాశం ఇవ్వాలని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే దీనికి ఒక మెలిక పెట్టినట్లు తెలుస్తోంది. టోర్నీలో భాగంగా ఏదో ఒక మ్యాచ్ కు మాత్రం తమ కుటుంబ సభ్యులకు ఎంట్రీ ఇవ్వాలని బోర్డు భావిస్తోంది. ఇదే విషయాన్ని ఆటగాళ్లకు చేరవేసి, ఆ ఒక్క మ్యాచ్ ఏంటనేది చెప్పాలని బోర్డు అడిగిందని తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక సమాచారం లేకపోయినప్పటికీ, బోర్డు వర్గాల్లో మాత్రం దీనిపై చర్చ జరుగుతోంది. ప్లేయర్ల నుంచి ప్రతిపాదన వచ్చాక, ఈ విషయంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని తెలుస్తోంది. తాజా ఘటనపై నెటిజన్లు పెదవి విరుస్తున్నారు. నిబంధనలను రూపొందించి, వాటిని సడలించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గతేడాది ఆస్ట్రేలియా పర్యటన, అంతకుముందు జరిగిన న్యూజిలాండ్ తో సొంతగడ్డపై టెస్టు సిరీస్ లో భారత్ పేలవ ప్రదర్శన చేసింది. దీనిపై ఆగ్రహించిన బోర్డు పది పాయింట్ల రూల్ తో కఠిన నిబంధనలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా విదేశీ టూర్లకు వెళ్లినప్పుడు ఆటగాళ్లు తమ కుటుంబ సభ్యులకు దూరంగా ఉండాలని ఆదేశించింది. 45 రోజుల పైబడి టూర్లో మాత్రమే రెండువారాలపాటు ఆటగాళ్ల కుటుంబ సభ్యులకు ఎంట్రీ ఉండనుందని తెలిపింది. అయితే తాజాగా చాంపియన్స్ ట్రోఫీ మూడు వారాల్లో ముగుస్తుంది, కాబట్టి, దీనికి ప్లేయర్ల కుటుంబ సభ్యులకు అనుమతి లభించలేదు. దీనిపై సీనియర్ క్రికెటర్లు పలు దఫాలుగా బోర్డుకు విన్నవించుకోగా, బోర్డు మనసు కాస్త కరిగినట్లుగా సమాచారం. ఇక మెగాటోర్నీలో భారత్ వేట గురువారం నుంచి ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్ లో బంగ్లాదేశ్ ను ఈనెల 20 న ఢీకొననుంది. ఆ తర్వాత 23న చిరకాల ప్రత్యర్థి, ఆతిథ్య పాక్ తో అమీతుమీ తేల్చుకోనుంది. వచ్చేనెల 2న చివరి లీగ్ మ్యాచ్ లో భాగంగా న్యూజిలాండ్ తో తలపడనుంది. నిజానికి ఈ టోర్నీలో మిగతా జట్ల మ్యాచ్ లు పాక్ లో జరుగుతుండగా, భద్రతా కారణాలతో ఆ దేశంలో పర్యటించేందుకు బీసీసీఐ ససేమిరా అనడంతో, హైబ్రిడ్ మోడల్లో దుబాయ్ లో టోర్నీని నిర్వహిస్తున్నారు. లీగ్ మ్యాచ్ లతోపాటు నాకౌట్ మ్యాచ్ లు (అర్హత సాధిస్తే) కూడా దుబాయ్ లోనే నిర్వహిస్తారు. బుధవారం నుంచి పాక్, న్యూజిలాండ్ జట్ల మధ్య మ్యాచ్ తో అధికారికంగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. 2017 ఫైనల్లో భారత్ ను ఓడించిన పాక్ .. తాజా టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగుతోంది.

## స్మృతి సంచలన ఇన్నింగ్స్

### ఆర్సీబీ ఖాతాలో రెండో విజయం

డబ్ల్యూపీఎల్ తాజా సీజన్లో దూకుడు మీదున్న డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు సత్తా చాటుతోంది. టోర్నీలో వరుసగా రెండో విజయాన్ని సాధించింది. సోమవారం వడొదర వేదికగా జరిగిన లీగ్ మ్యాచ్ లో ఎనిమిది వికెట్లతో ఢిల్లీ క్యాపిటల్స్ ను చిత్తు చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ.. 19.3 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌటైంది. జెమీమా రోడ్రిగ్స్ (22 బంతుల్లో 34, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్. అయితే మిగతా బ్యాటర్లు రాణించక పోవడంతో ఢిల్లీ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. బౌలర్లలో రేణుకా సింగ్, జార్జియా వారెహిమ్ లకు మూడేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను కేవలం 16.2 ఓవర్లలో 146 -2తో బెంగళూరు ఛేదించింది. కెప్టెన్ కమ్ ఓపెనర్ స్మృతి మంధాన విధ్వంసకర ఇన్నింగ్స్ (47 బంతుల్లో 81, 10 ఫోర్లు, 3 సిక్సర్లు)తో సత్తా చాటడంతో మరో 22 బంతులు మిగిలి ఉండగానే ఆర్సీబీ విజయం సాధించింది. శిఖా పాండే పొదుపుగాబౌలింగ్ చేసి, ఒక వికెట్ సాధించింది. ఈ విజయంతో వరుసగా రెండు విజయాలతో పట్టికలో అగ్రస్థానాన్ని మరింతగా ఆర్సీబీ పటిష్టం చేసుకుంది. రేణుక సింగ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. బ్యాటింగ్ కు అనుకూలంగా ఉన్న పిచ్ పై ఢిల్లీ బ్యాటర్లు మెరవలేక పోయారు. ఆరంభంలోనే స్టార్ బ్యాటర్ షెఫాలీ వర్మ డకౌట్ అయ్యింది. కెప్టెన్ మెగ్ ల్యానింగ్ (17) నెమ్మదిగా ఆడింది. ఉన్నంతంలో జెమీమా దూకుడుగా ఆడి ఆ తర్వాత పెవిలియన్ కు చేరింది. ఈ దశలో అన్నాబెల్ సదర్లాండ్ (19), వికెట్ కీపర్ బ్యాటర్ సారా బ్రైస్ (23) జట్టును ఆదుకునే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. ఈ మ్యాచ్ లో ఐదుగురు ఓవర్ సీస్ ప్లేయర్లతో ఢిల్లీ బరిలోకి దిగడం విశేషం. ఆస్ట్రేలియాకు చెందిన ల్యానింగ్, సదర్లాండ్, జెస్ జోనాసెన్ , దక్షిణాఫ్రికాకు చెందిన మారిజానే కాప్, స్కాంట్లాండ్ ప్లేయర్ సారా బ్రైస్ లకు తుదిజట్టులో చోటు కల్పించారు. బౌలర్లలో కిమ్ గార్త్, ఏక్తా బిస్త్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేజింగ్ లో ఆర్సీబీకి అదిరే ఆరంభం దొరికింది. స్మృతి దూకుడైన ఆటతీరు ప్రత్యర్థి బౌలర్లు బెంబేలెత్తారు. బౌండరీల వర్షం కురిపించి, కేవలం 27 బంతుల్లోనే స్మృతి ఫిఫ్టీ చేసుకుంది. స్మృతి జోరుకు పవర్ ప్లేలోనే 57 పరుగులును పిండుకున్న ఆర్సీబీ.. వంద పరుగులను కేవలం 10 ఓవర్లలోనే సాధించింది. మరో ఎండ్ లో ఓపెనర్ డేని వ్యాట్ హోడ్జ్ (42) యాంకర్ రోల్ పోషిస్తూ, స్మృతికి ఎక్కువగా స్ట్రైక్ ఇచ్చింది. దీంతో తొలి వికెట్ కు రికార్డు స్థాయిలో 107 పరుగులు జతయ్యింది. మరో ఎండ్ లో స్మృతి రెచ్చిపోవడంతో టార్గెట్ వేగంగా కరుగుతూ వచ్చింది. విజయానికి మరో 9 పరుగుల దూరంలో ఉండగా స్మృతి ఔటయ్యింది. స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో ఆమె ఔటయ్యింది. ఎలీస్ పెర్రీ (7 నాటౌట్), రిచా ఘోష్ (11 నాటౌట్)) జట్టును వేగంగా విజయ తీరాలకు చేర్చారు. తెలుగు ప్లేయర్ ఆరుంధతి రెడ్డికి ఒక వికెట్ దక్కింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609